తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గడ్డం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

మంగళవారం

04 జూన్2024

సంపుటి : 02

సంచిక : 1

పేజీలు : 8

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




# నేటి ఫలితాలతో ఉత్కంఠకు తెర



- తేలనున్న ఎన్‌డిఎ పక్షాల బలాబలాలు
- ఇండియా కూటిమి బలం ఎంతో వెల్లడి
- ఏ రాష్ట్రంలో ఎవరు బలంగా తేలనుంది.
- దక్షిణాదిలో పెరగనున్న బిజెపి పట్టు

తరంగాలు-న్యూఢిల్లీ,

నేటి ఫలితాలతో ఉత్కంఠకు తెర పడనుంది. అలాగే ఎన్‌డిఎ పక్షాల బలాబలాలు తేలనున్నాయి. ఏ రాష్ట్రంలో ఎవరు బలంగా అవతరించారో కూడా తేలనుంది. ఇండియా కూటిమి బలం ఎంతో కూడా వెల్లడి కానుంది. అలాగే కాంగ్రెస్ అసలు బలం కూడా వెల్లడి కానుంది. కాంగ్రెస్ నేతలు ప్రియాంక, రాముల్ ప్రచారాలు ఏ మేరకు సీట్లు సంపాదించి పెట్టాయన్నది చూడాలి.

-మిగతా 2 లో



## కవిత జ్యుడిషియల్ కస్టడీ 7వరకు పొడిగింపు

- లిక్కర్ కేసులో రూ.1100 కోట్ల వ్యాపారం
- ఛార్జిషీటులో పేర్కొన్న ఇడి

తరంగాలు-న్యూఢిల్లీ,

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో నిందితురాలిగా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు రౌస్ అవెన్యూ కోర్టు జ్యుడీషియల్ కస్డడీ పొడిగించింది. జూన్ 7వ తేదీ వరకు జ్యుడీషియల్ కస్డడీ పొడిగించింది. మళ్లీ తిరిగి జూన్ 7న కవితపై సీబీఐ చార్జ్‌షీట్ దాఖలు చేయనున్నది. మరోవైపు ఈడీ కేసులో కవిత జ్యుడీషియల్ రిమాండ్‌ను జులై 3 వరకు న్యాయస్థానం పొడిగించింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఈడీ సప్లిమెంటరీ చార్జ్‌షీట్‌లో కీలక అంశాలను కోర్టు ముందు

-మిగతా 2 లో




## ఓట్ల లెక్కింపు సమయంలో అప్రమత్తం

- పార్టీ కేడర్‌కు సిఎం రేవంత్ సూచన

తరంగాలు-హైదరాబాద్,

లోక్‌సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు సమయంలో కాంగ్రెస్ అభ్యర్థులు పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని టీపీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. లోక్‌సభ అభ్యర్థులు, ఇన్‌ఛార్జ్ మంత్రులు, ఏఐసీసీ సెక్రటరీలతో ఆయన జూమ్ సమావేశం నిర్వహించారు. కౌంటింగ్

-మిగతా 2 లో



## హైదరాబాద్‌తో తెగిన రాజధాని బంధం

### -జూన్ 2తో ముగిసిన ఉమ్మడి ఒప్పందం

తరంగాలు-హైదరాబాద్,

ఆంధ్రప్రదేశ్-తెలంగాణ మధ్య పదేళ్లపాటు కొనసాగిన ఉమ్మడి రాజధాని హైదరాబాద్ బంధానికి తెరపడింది. జూన్ 2తో ఉమ్మడి రాజధాని గడువు ముగిసింది. ఏపీ పునర్విభజన చట్టం- 2014లోని సెక్షన్ 5 ప్రకారం జూన్ 2, 2014 నుంచి హైదరాబాద్ ను ఏపీ, తెలంగాణకు 10 ఏళ్లపాటు హైదరాబాద్ ను

-మిగతా 2 లో

# పేదలను విస్మరించిన బిఆర్ఎస్



- ఇంకా కల్లబొల్లి మాటలతో కాలక్షేపం
- కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేస్తాం
- త్వరలోనే ఇందిరమ్మ ఇళ్ల మంజూరు
- ప్రజల వద్దకే శ్రీనన్న కార్యక్రమంలో మంత్రి పొంగులేటి

తరంగాలు-ఖమ్మం,

పేదవారిని విస్మరించిన బీఆర్ఎస్ పార్టీకి మాట్లాడే నైతిక హక్కు లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బిఆర్ఎస్ అభివృద్ధి చేస్తే తాము దానిని నాశనం చేసాం అన్న విధంగా కెసిఆర్ తదితరులు మాట్లాడుతున్నారని మంత్రి మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు సీట్లు వచ్చే పరిస్థితి లేదని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తా మని మంత్రి అన్నారు.

-మిగతా 2 లో



## నల్లగొండ వాటర్ ట్యాంక్‌లో మృతదేహం

- పదిరోజులుగా అదేనీటిని తాగి పట్టణ ప్రజలు
- తప్పిపోయిన ఆవుల వంశీ బాడీగా గుర్తింపు
- ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమన్న కెటిఆర్

తరంగాలు-నల్లగొండ,

నల్లగొండ మున్సిపాలిటీలోని 11 వార్డు పాతబస్తీ హిందూపూర్ వాటర్ ట్యాంకులో అనుమానాప్పద స్థితిలో మృతదేహం లభించడం స్థానికంగా కలకలం రేపింది. వాటర్ ట్యాంకులో వాటర్ చెక్ చేయగా అందులో డెడ్ బాడీ ప్రత్యక్షమైంది. వెంటనే మున్సిపాలిటీ సిబ్బంది మృతదేహాన్ని వెలికి తీశారు. హనుమాన్ నగర్‌కు చెందిన ఆవుల వంశీగా గుర్తించారు.

-మిగతా 2 లో




## నటి హేమ అరెస్ట్

- రేవ్ పార్టీ కేసులో అరెస్ట్ చేసినట్లు సమాచారం

తరంగాలు-హైదరాబాద్,

బెంగళూరు రేవ్ పార్టీ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో టాలీవుడ్ నటి హేమను బెంగళూరు పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు. సోమవారం నాలుగు గంటల సమయంలో హైదరాబాద్‌కు వచ్చిన బెంగళూరు సీసీబీ పోలీసులు హేమను అదుపులోనికి తీసుకోవడం జరిగింది. అయితే హేమను అరెస్ట్ చేసే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. మరోవైపు.. మంగళవారం నాడు ఆమెను కోర్టులో హాజరుపరిచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గత నెల 20న బెంగళూరులో జరిగిన రేవ్ పార్టీలో హేమ పాల్గొన్న సంగతి తెలిసిందే. అయితే.. అబ్బే తాను

-మిగతా 2 లో



## భారత ఎన్నికల ఫలితాలపై సర్వత్రా ఆసక్తి

ప్రత్యేకంగా కవరేజ్ చేస్తున్న అంతర్జాతీయ మీడియా

న్యూఢిల్లీ,

భారత ఎన్నికల ప్రక్రియల ప్రధాన ఘట్టమైన ఓట్ల లెక్కింపుపై ఇప్పుడు అంతా ఆసక్తిగా గమనిస్తున్నారు.

-మిగతా 2 లో

# ఓట్ల లెక్కింపు సమయంలో అప్రమత్తం

(మొదటి తరువాయి)

సమయంలో అభ్యర్థులు అప్రమత్తంగా ఉండాలి. పోటాపోటీ ఉన్న నియోజకవర్గాల్లో నిర్లక్ష్యం వద్దు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు పూర్తయ్యాకే ఈవీఎంల కౌంటింగ్ జరుగుతుంది. ఈ విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలి. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి చిత్తశుద్ధి, నిబద్ధత ఉన్నవారిని మాత్రమే ఏజెంట్‌గా పంపాలి. సీనియర్ నాయకులను కూడా కౌంటింగ్ సెంటర్లకు తీసుకెళ్లేలా చూడాలి. ప్రతి రౌండ్ కౌంటింగ్ విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ప్రతి ఒక్కరి దగ్గరా 17సీ లిస్ట్ ఉండేలా చూసుకోవాలి. ఈవీఎం ఓట్లకు, 17సీ లిస్ట్ ఓట్లకు తేడా వస్తే అక్కడే ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయాలి. అభ్యర్థులందరూ వీటిపై అవగాహనతో ఉండాలని రేవంత్ సూచించారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌తో తెగిన రాజధాని బంధం

(మొదటి తరువాయి)

ఉమ్మడి రాజధానిగా కేంద్రం ప్రకటించింది కేంద్రం. ఆ గడువు పూర్తి కావటంతో తెలంగాణకు ఇక నుంచి హైదరాబాద్ శాశ్వత రాజధానిగా ఉండనుంది. అయితే విభజన చట్టంలోని సెక్షన్-8 ప్రకారం హైదరాబాద్ ఉమ్మడి రాజధాని ప్రాంతంలో పౌరుల ప్రాణ, ఆస్తి, రక్షణ, భద్రతను కాపాడే బాధ్యతను గవర్నర్‌కు అప్పగించారు. ఇప్పుడీ గడువు ముగియడంతో ఈ బాధ్యతను ప్రభుత్వం చూసుకుంటుంది. ఏపీకి హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉన్నప్పటికీ విభజిత ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 2015లోనే అమరావతిని రాజధానిగా ప్రకటించి పాలన అందించారు. 2019లో అధికారాన్ని చేజిక్కించుకున్న వైఎస్ జగన్ మూడు రాజధానులు ప్రకటించినప్పటికీ.. అమరావతి కేంద్రంగానే పాలనను కంటిన్యూ చేశారు. ఈ పదేళ్ల కాలంలో పాలన కోసం హైదరాబాద్ లోనూ పలు భవనాలను ఏపీకి కేటాయించారు. రాజ్‌భవన్‌కు సమీపంలో ఉన్న లేక్‌వ్యూ అతిథి గృహాన్ని కూడా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయానికి కేటాయించారు. ఇప్పుడు హైదరాబాద్ లో ఏపీకి కేటాయించిన కొన్ని భవనాల భవిష్యత్తుపై సందిగ్ధత నెలకొంది. హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా పదేళ్ల తర్వాత కూడా కొనసాగించాలనే అంశంపై రాజకీయ పార్టీలు ఏవీ స్పందించలేదని ఎక్స్ వేదికగా జై భారత్ నేషనల్ పార్టీ వ్యవస్థాపకుడు లక్ష్మీనారాయణ విమర్శించారు. ఇక ఆ దేవుడే ఏపీని ఆదుకోవాలని లక్ష్మీ నారాయణ అన్నారు.మరోవైపు మాజీ పీసీసీ చీఫ్ డా సాకే శైలజానాథ్ విచారం వ్యక్తం చేస్తూ హైదరాబాద్‌ను ఉమ్మడి రాజధానిగా మరో 10 సంవత్సరాలు పొడిగించాలని డిమాండ్ చేశారు. ఈక్రమంలో ఎపిలో కొత్తగా ఏర్పడే ప్రభుత్వం అమరావతిని నిర్మిస్తే సమస్య తీరుతుంది. లేదా జగన్ మళ్లీ అధికారంలోకి వస్తే..విశాఖ రాజధాని కానుంది. ఇందులో ఏది జరుగబోతోందన్నది నేటి ఫలితాలను బట్టి తేలనుంది.

# నటి హేమ అరెస్ట్

(మొదటి తరువాయి)

పాల్గొనలేదని, అదంతా ఫేక్ అని నానా రచ్చ చేసింది. ఆ తర్వాత ఫొటోలతో సహా పోలీసులు రిలీజ్ చేయడంతో కంగుతిన్న హేమ.. ఎట్టకేలకు ఒప్పేసుకుంది. ఈ క్రమంలోనే పార్టీకి హాజరైన అందరికీ డ్రగ్స్ టెస్ట్ చేయడం.. ఇందులో హేమతో పాటు మొత్తం 86 మందికి, అందులోనూ తెలుగు వారందరికీ పాజిటివ్ వచ్చింది. అప్పుడిక రంగంలోకి దిగిన పోలీసులు పాజిటివ్ వచ్చిన వారందరికీ నోటీసులు ఇవ్వడం.. విచారణకు హాజరుకావాలని ఆదేశించారు. ఆ సమయంలో తనకు వైరల్ ఫీవర్ వచ్చిందని.. విచారణకు హాజరుకాలేనని కొద్దిరోజులు సయం కావాలని హేమ అడిగింది. సమయం ఇచ్చినప్పటికీ విచారణకు రాకపోవడంతో బెంగళూరు నుంచి వచ్చి అదుపులోనికి తీసుకున్నట్లు తెలుస్తోంది.

# పేదలను విస్మరించిన బిఆర్ఎస్

(మొదటి తరువాయి)

ఆయన సోమవారం ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలో పర్యటించిన సందర్భంగా ఈ విషయం తెలిపారు. రూ. 22.5 వేల కోట్ల వ్యయంతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని అన్నారు. అన్ని గ్రామాల్లో సిసి రోడ్లు పూర్తిచేస్తామన్నారు. గడచిన పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం పేదవారికి ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని, కట్టినవి కూడా చేతికి ఇవ్వలేదని అన్నారు. అహంకారం, కల్లబొల్లి మాటలతో కాలాన్ని నెట్టుకొచ్చిందన్నారు. పేదలను బిఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించి.. ప్రయోజనాలు కలిగించలేదని అన్నారు. పేదవారి ప్రభుత్వం వచ్చిన తరువాత రోహిణి కార్తెలోనే వర్షాలు కురుస్తున్నాయని, అనేక కష్టాలు, నష్టాలు పడి తనను మంచి మెజారిటీతో గెలిపించారని, మీరిచ్చిన అవకాశంతోనే తాను ఈస్థాయిలో ఉన్నానని శ్రీనివాసరెడ్డి అన్నారు. నేలకొండపల్లి మండలం, కొత్త కొత్తూరులో ప్రజల వద్దకే శ్రీనన్న కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో పాలేరు నుంచి అత్యధిక మెజారిటీ రాబోతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆనాడు ఎన్నికల సభలో ప్రజలు అడిగిన కోరికలు నెరవేరుస్తానని మాటిచ్చానని, మీరు అడిగిన న్యాయమైన కోరికలు తీరుస్తానని మంత్రి పొంగులేటి అన్నారు. రాబోయే ఏడాది లోపే పాలేరులోని అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. గడిచిన పదేళ్లలో పేదవారికి ఒక్క ఇళ్లు కూడా ఇవ్వలేదని, అర్హులైన వారికి ఆసరా పెన్షన్ కూడా గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వలేదని విమర్శించారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని స్పష్టం చేశారు. రూ. ఇరవై రెండున్నర వేల కోట్లు ఖర్చు పెట్టి ఇందిరమ్మ ఇళ్ళు కట్టిస్తామన్నారు. ప్రధాన ప్రతి పక్షం కల్లబొల్లి మాటలు మాట్లాడితుందని ఈ సందర్భంగా బీఆర్ఎస్‌పై మంత్రి పొంగులేటి నిప్పులు చెరిగారు.

# నేటి ఫలితాలతో ఉత్కంఠకు తెర

(మొదటి తరువాయి)

దక్షిణాదిలో పెరగనున్న బిజెపి పట్టుసార్వత్రిక ఎన్నికల ఫలితాల ఉత్కంఠకు నేడు తెరపడనుంది. ఎగ్జిట్ పోల్ ఫలితాలు ఎలావున్నా...మంగళవారం అసలు ఫలితాలు వెల్లడికానున్నాయి. ఎగ్జిట్ పోల్ అంచనాలు ప్రజానాడిని పూర్తిస్థాయిలో పసిగట్టాయా లేదా అన్నది కూడా తేలనుంది.ఎగ్జిట్ పోల్స్ ప్రకారం అన్ని సంస్థలు కేంద్రంలో భారతీయ జనతా పార్టీ సారథ్యంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ ఎన్‌డిఏ విజయం సాధిస్తుందని తేల్చి చెప్పాయి. అబ్ కీ బార్ చార్ సౌ పార్ అన్న నినాదంతో 400 సీట్లు దాటి గెలుపొందాలని లక్ష్యంగా పెట్టుకున్న కమలదళం.. ఆ లక్ష్యాన్ని చేరుకుంటుందని ఓ రెండు సర్వే సంస్థలు అంచనా వేశాయి. 2019లో సొంతంగానే 303 సీట్లు సాధించి, కూటమిగా 352 సీట్ల సంఖ్యను చేరుకోగా.. ఈసారి సగటున కూటమి 350 సీట్లు సాధిస్తుందని ఎగ్జిట్ పోల్ ఫలితాల సారాంశం. 2019తో పోల్చితే మిత్రపక్షాల సంఖ్యను పెంచుకున్నప్పటికీ వాటిలో కొన్ని ప్రధాన పార్టీలు బలహీనంగా ఉండడం వల్ల అనుకున్న లక్ష్యం చేరుకోవడం కష్టసాధ్యంగా మారిందని అర్థమవుతోంది. ఫలితంగా 400 దాటాలన్న ఎన్డీయే కల నెరవేరేలా కనిపించడం లేదు. అయితే దక్షిణాదిలో ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు, తమిళనాడు, కర్నాటక, కేరళ నుంచి బిజెపికి ఎక్కువ సీట్లు రావచ్చని అంచనా వేస్తున్నారు. నితీష్ కుమార్, ఓంప్రకాష్ రాజ్‌భర్, ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్ వంటి మిత్రపక్షాల నేతల ఈసారి ఎన్డీయేకు బలహీనమైన భాగస్వాములుగా మారారు. అన్నింటికి మించి ఎపిలో టిడిపి బలమైన నేస్తంగా అవతరిస్తోంది. తాజా అంచనలా ప్రకారం అక్కడ ఎన్‌డిఏ కూటమి అధికారంలోకి రావడమే గాకుండా బిజెపికి ఒకటి,రెండు పార్లమెంట్ సీట్లు వచ్చేలా ఉన్నాయి. అలాగే తెలంగాణలో కూడా గతంలో ఉన్న నాలుగు సీట్లు కనీసం 8కి చేరుకుంటాయని అంచనలు వేస్తున్నారు. ఎగ్జిట్ పోల్ ప్రకారం దేశంలోని 543 లోక్‌సభ స్థానాల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండి కూటమికి 140 నుంచి 162 సీట్లు వస్తాయని దాదాపు అన్ని సర్వేలు అంచనా వేసాయి. ఎన్డీయేకు వచ్చే 346 సీట్లలో బీజేపీకి 311 సీట్లు, మిగిలిన మిత్రపక్షాలకు 35 సీట్లు వచ్చే అవకాశం ఉంది. ఈ లెక్కన 2019 కంటే బీజేపీ సీట్ల సంఖ్య పెరగనుంది. ఇదికూడా దక్షిణాది నుంచే అని తెలుస్తోంది. ముఖ్యంగా బీహార్, మహారాష్ట్రల్లో ఎన్డీయేకు ఎదురుదెబ్బ తగిలిందని స్పష్టమవుతోంది. ఎగ్జిట్ పోల్ అంచనాల ప్రకారం ఎన్డీయేలోకి తిరిగొచ్చిన చంద్రబాబు నాయుడు సారథ్యంలోని తెలుగుదేశం పార్టీ, జయంత్ చౌదరి సారథ్యంలోని రాష్ట్రీయ లోక్‌దళ్, అనుప్రియా పటేల్ సారథ్యంలోని అప్నాదళ్ (ఎస్) మినహా మిగిలిన బీజేపీ మిత్రపక్షాల పనితీరు ఈసారి బలహీనంగా ఉంది. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమిలో మిత్రపక్షం ఏదైనా ప్రయోజనం కల్గిస్తుంది అంటే.. అది ఒక్క చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని తెలుగుదేశం పార్టీయే అని సర్వే అంచనాలు చెబుతున్నాయి. ఎగ్జిట్ పోల్స్ ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ ఖాతా తెరుచుకునేలా కనిపిస్తోంది. రాష్ట్రంలోని 25 లోక్‌సభ స్థానాల్లో తెలుగుదేశం 9, బీజేపీ 2, జనసేన 1 సీటు గెలుపొందుతాయని ఎగ్జిట్ పోల్ అంచనాలు చెబుతున్నాయి. ఈ విధంగా చూస్తే ఎన్డీయేకు మొత్తంగా 12 సీట్లు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి 13 సీట్లు వస్తాయని తెలుస్తోంది. ఎగ్జిట్ పోల్స్‌లో దేశవ్యాప్తంగా ఎన్డీఏలోని ఏ భాగస్వామ్య పార్టీ అయినా బీజేపీ తర్వాత అత్యుత్తమ పనితీరు కనబరిచింది అంటే అది తెలుగుదేశం పార్టీయే. ఆ తర్వాతి స్థానంలో 7 సీట్లతో జేడీ(యూ), 4 సీట్లతో ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన నిలిచాయి. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ సొంతంగా 311 సీట్లు గెలుచుకుంటూ తన పాత రికార్డును అధిగమిస్తుంటే.. మిత్రపక్షాలు ఆశించిన రీతిలో ఫలితాన్ని ఇవ్వలేకపోయాయి. ఒకవేళ బీహార్‌లో జేడీ(యూ), ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ వంటి పార్టీలు బీజేపీ మాదిరిగా పనిచేసి ఉంటే ఫలితాలు మరోలా ఉండేవి. ఎన్డీయే ఇచ్చిన నినాదం నిజమై ఉండేది. ఏదేమైనా జూన్ 4న వెల్లడికానున్న అసలైన ఫలితాలతో ఈ మిత్రపక్షాల అసలు బలమెంత అన్నది తేలనుంది.బీహార్‌లో నితీష్ కుమార్‌కు చెందిన జనతాదళ్ (యునైటెడ్), మహారాష్ట్రలో షిండే నేతృత్వంలోని శివసేన, అజిత్‌పవార్‌కు చెందిన నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ పనితీరు పేలవంగా ఉందని అంచనాలు చెబుతున్నాయి. తిరిగి ఎన్డీయేలోకి వచ్చిన చిరాగ్ పాశ్వాన్ పార్టీ కూడా ఈసారి బలహీనంగా ఉందని తేలింది. అలాగే ఓం ప్రకాష్ రాజ్‌భర్ తన కొడుకును గెలిపించడంలో సఫలీకృతం కావడం లేదని అంచనాలు చెబుతున్నాయి. 2019 లోక్‌సభ ఎన్నికల్లో బిహార్‌లోని మొత్తం 40 సీట్లకు గాను ఎన్డీయేకు 39 సీట్లు గెలుపొందింది. కానీ ఈసారి సీట్లు తగ్గుతున్నాయని వివిధ సర్వేలు చెబుతున్నాయి. సర్వే ప్రకారం కూటమి పొత్తుల్లో భాగంగా బీజేపీ పోటీ చేస్తున్న మొత్తం 17 స్థానాలు గెలుచుకుంటుందని, కానీ జేడీయూ పోటీ చేస్తున్న 17 సీట్లలో కేవలం 7 మాత్రమే గెలుపొందుతుందని తేలింది. అదే సమయంలో చిరాగ్ పాశ్వాన్ తన కోటాలోని 5 సీట్లలో 4 గెలుచుకుంటారని వెల్లడైంది. బీహార్‌లో ఎన్డీయే నష్టపోతుంటే మిత్రపక్షాల పనితీరు సరిగా లేకపోవడమే అందుకు కారణం. ఎగ్జిట్ పోల్స్ ప్రకారం బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ బలహీనమైన నేత అని రుజువు చేస్తున్నారు. గత ఎన్నికల్లో జేడీయూ 16 సీట్లు గెలుచుకోగా, ఈసారి కేవలం 7 సీట్లు మాత్రమే గెలుచుకుంటుందని అంటున్నారు. ఈ విధంగా జేడీయూ 9 సీట్లు, చిరాగ్ పాశ్వాన్ ఒక సీటును కోల్పోతుండగా.. కూటమిలో మరో భాగస్వామిగా ఉన్న ఉపేంద్ర కుష్వాహా కూడా తన సీటును గెలుచుకోలేరని తేలింది. అలా మొత్తంగా బిహార్‌లో కూటమి స్కోరులో 11 సీట్లు తగ్గుతుండగా.. బీజేపీ స్కోరులో మాత్రం తేడా రావడం లేదు. బీహార్‌లో జేడీయూ సీట్లు తగ్గడం వల్ల నితీష్ కుమార్ ప్రస్తుత ఎన్డీయేలో బలహీనమైన భాగస్వామి అని, ఆయనపై ప్రజల్లో ఆగ్రహం ఉందని ఎగ్జిట్ పోల్ ఫలితాలు సూచిస్తున్నాయి.

# నల్లగొండ వాటర్ ట్యాంక్‌లో మృతదేహం

(మొదటి తరువాయి)




అతడు పది రోజుల క్రితం నుంచి కనిపించకపోవడంతో మిస్సింగ్ కేసు నమోదైయింది. అయితే అతడు ఆత్మహత్య చేసుకున్నా డా? లేక ప్రమాదవశాత్తు అందులో పడిపోయాడా అనే విషయం తెలియాల్సి ఉంది. కాగా, ఇదే నీళ్లను గత పది రోజులుగా మున్సిపాలిటీ ప్రజలు తాగుతున్నారు. కలుషిత నీటిని 10 రోజుల నుంచి వాడామని తెలియడంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. పోలీసులు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కాగా, కొద్ది రోజుల క్రితం నాగార్జునసాగర్‌లో ఎండల తాకిడితో.. దాహం తీర్చుకోవడానికి ఒకదాని వెంట ఒకటి మినీ ట్యాంకులోకి దిగిన కోతులు అందులోనే ప్రాణాలొదిలిన వైనం బయటపడిన విషయం తెలిసిందే. ఇదిలావుంటే నల్గొండ మున్సిపాలిటీలోని పాతబస్తీ హిందూపూర్ వాటర్ ట్యాంకర్‌లో మృతదేహం లభించడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై ట్విట్టర్ (ఎక్స్) వేదికగా నిప్పులు చెరిగారు. ఇది ప్రజా పాలన కాదు.. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే పాలన అని విమర్శించారు. కోతల్లేని కరెంట్ ఇవ్వలేరు.. కోతకొచ్చిన పంటకు సాగునీళ్లు ఇవ్వలేరు.. కోతులు పడి చనిపోయినా వాటర్ ట్యాంకులను పట్టించుకోరని కేటీఆర్ అన్నారు. చివరికి.. నల్గొండలోని నీటిట్యాంకులో పదిరోజులుగా శవం ఉన్నా నిద్రలేవరని మండిపడ్డారు. సాగర్ ఘటన స్మృతిపథం నుంచి చెరిగిపోకముందే.. కాంగ్రెస్ సర్కారులో మళ్లీ అదే నిర్లక్ష్యం.. అదే నిర్లిప్తత.. కనిపిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సురక్షిత మంచినీళ్లు కూడా ఇవ్వలేని సర్కారిది ప్రజారోగ్యాన్ని పూర్తిగా గాలికొదిలేసిన గలీజు పాలన ఇది అని ఎద్దేవా చేశారు. మిషన్ భగీరథ పథకంతో.. దశాబ్దాల తాగునీటి తండ్లాటను తీరిస్తే.. కనీసం నీటిట్యాంకుల నిర్వహణ కూడా చేతకాని అసమర్థ ప్రభుత్వమిది అని విమర్శించారు. జలమే జగతికి మూలం అని గుర్తుంచుకోండి అని తెలిపారు. ఈ సర్కారు తీరు మారకపోతే? జనమే కాంగ్రెస్ ను తరిమికొట్టడం ఖాయమని స్పష్టం చేశారు.

# భారత ఎన్నికల ఫలితాలపై సర్వత్రా ఆసక్తి

(మొదటి తరువాయి)

ప్రపంచవ్యాప్తంగా 60కిపైగా దేశాల్లో ఈ ఏడాది ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యమైన భారత్‌లో జరుగుతున్న సార్వత్రిక సంగ్రామం పరిణామాలనూ యావత్ ప్రపంచం ఆసక్తిగా పరిశీలిస్తోంది. సాధారణంగా ఇక్కడి వ్యవహారాలపై అంత ప్రాధాన్యమివ్వని పాశ్చాత్య మీడియా..తాజా ఎన్నికలకు మాత్రం ప్రత్యేకంగా కవరేజీ ఇవ్వడం గమనార్హం. ఇండో-పసిఫిక్‌లో దిల్లీ కీలకం కావడం, ప్రపంచ ఆర్థిక శక్తిగా రూపాంతరం చెందుతుండటం, అంతర్జాతీయ వేదికలపై తన వాదనలు భారత్ బలంగా వినిపించడం వంటివి ప్రపంచ మీడియా దృష్టిని ఆకర్షించాయి. దీంతో ఎన్నికల కసరత్తు మొదలు.. ప్రధాన పార్టీల ప్రచారాల తీరు, స్థానిక సమస్యలను ప్రస్తావిస్తూ సీఎన్ఎన్ మొదలు బీబీసీ, ఫ్రాన్స్24, అల్‌జజీరా, గ్లోబల్ టైమ్స్ వంటి అగ్రశ్రేణి మీడియా సంస్థలు పోటాపోటీగా విస్తృత స్థాయిలో కథనాలు ప్రచురించాయి. తుది ఫలితాల కోసం ఇప్పుడు ప్రపంచ దేశాలు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నాయి. సార్వత్రిక సమరంలో దాదాపు 96 కోట్ల మంది ఓటర్లు పాల్గొననున్నారని.. ఇది అమెరికా, ఈయూ జనాభా కంటే ఎక్కువని పేర్కొంటూ సీఎన్ఎన్ ఏప్రిల్‌లోనే కథనాలు మొదలుపెట్టింది. నిరుద్యోగం, సంక్షేమం, మౌలిక సదుపాయాల వంటి సమస్యలను ప్రస్తావించింది.

# కవిత జ్యుడిషియల్ కస్టడీ 7వరకు పొడిగింపు

(మొదటి తరువాయి)

ఉంచింది. లిక్కర్ కేసులో కవితపై ఈడీ పలు అభియోగాలు మోపింది. ఈ కేసులో రూ.1100 కోట్ల వ్యాపారం జరిగిందని చార్జ్‌షీట్‌లో ఈడీ పేర్కొంది. రూ.192 కోట్ల లాభాలను ఇండో స్పిరిట్స్ పొందిందని తెలిపింది. రూ. 100 కోట్ల ముడుపులు ఆమ్ ఆద్మీ పార్టీకి ఇచ్చినట్లు చెప్పింది. కవిత డిజిటల్ ఆధారాలు ధ్వంసం చేసిందని ఈడీ పేర్కొంది. అయితే శరత్ చంద్రారెడ్డి , అమిత్ అరోరా, అరుణ్ పిళ్ళై, మనీష్ సిసోడియా, మాగుంట రాఘువరెడ్డి , మాగుంట కంపెనీ అగ్రో ఫోమ్స్‌లను చార్జ్‌షీట్‌లో చేర్చింది. మొదటగా సీబీఐ కేసులో కవిత జ్యుడీషియల్ రిమాండ్ పొడిగించాలంటూ దాఖలైన పిటిషన్‌పై సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు రౌస్ అవెన్యూ కోర్టులో విచారణ జరిగింది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మధ్యాహ్నం అధికారులు కవితను కోర్టులో ప్రవేశపెట్టారు. కాగా కోర్టులోకి వస్తున్న సందర్భంలో ఎమ్మెల్సీ కవిత 'జై తెలంగాణా, జై భారత్' అంటూ నినాదాలు చేశారు. కవిత కస్టడీని ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు జూలై 3 వరకు పొడిగించిన సంగతి తెలిసిందే.. అయితే కవితతో పాటు మరో నలుగురిపై ఈడీ దాఖలు చేసిన ఏడో చార్జ్ షీట్ ను పరిగణలోకి తీసుకున్న కోర్టు ఆమె కస్టడీని జులై 3 వరకు పొడిగించింది. అయితే చార్జ్ షీట్ లో ఈడీ సంచలన విషయాలు బయటపెట్టింది. లిక్కర్ స్కాంలో రూ. 1100 కోట్ల నేరం జరిగిందని చార్జ్ షీట్ లో పేర్కొంది ఈడీ.

తరంగాలు
Tharangalu Daily News Paper

## మహబూబాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



**మహబూబాబాద్ - తరంగాలు న్యూస్**

తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ గవర్నింగ్ బాడీ సమావేశం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో రెడ్డి బజారులోని పేరాల కట్టయ్య ఫంక్షన్ హాల్ లో జరిగింది. ప్రస్తుత క్రీడాకారులు, మాజీ క్రీడాకారులు, కబడ్డీ క్రీడ ప్రోత్సాహకులు, తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కే. జగదీశ్వర్ యాదవ్ ఆధ్వర్యంలో, గవర్నమెంట్ జంగం సిద్దార్థ ఎన్నికల రిటర్నింగ్ అధికారి సమక్షంలో నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహబూబాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులుగా మూడ్ బాలు చౌహన్, అధ్యక్షులుగా గాడిపెల్లి సతీష్, ఉపాధ్యక్షులు మట్ట సైదులు, ప్రధాన కార్యదర్శి తోట సురేష్, కోశాధికారి జలగం నరేందర్ గౌడ్, గౌరవ సలహాదారులుగా డి. వై. గిరి ఎన్నికైన్నారు. ఈ సందర్బంగా తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ కి ఎన్నికైన కార్యవర్గం కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లాలోని మండల స్థాయి కబడ్డీ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, సీనియర్ కబడ్డీ క్రీడాకారులు, మాజీ క్రీడాకారులు, క్రీడా ఉద్యోగులు, క్రీడా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పన్యానాయక్ తండాలో నిర్మిస్తున్న కోళ్ళ ఫారం నిలిపి వేయాలి

**తరంగాలు న్యూస్ రాయపర్తి ....**

పన్యానాయక్ తండ గ్రామ పరిధిలో నిర్మిస్తున్న భారీ కోళ్ల ఫారాన్ని నిలిపివేయాలని అధికారులు అందించడం జరిగింది. వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని పన్యానాయక్ తండాలో గత పదిహేను రోజులుగా కోళ్ల ఫారం వద్దంటూ చేస్తున్న ఆందోళనకు గాను ఈరోజు రాయపర్తి మండల ఎంపివో తుల రాంమోహన్, గ్రామపంచాయతీ కార్యదర్శి మహేందర్ ఈ కోళ్లఫారాన్ని పరిశీలించడం జరిగింది. మొత్తం పరిశీలించిన మీదట ఈ కోళ్ళ ఫారానికి ఇప్పటివరకు ఎటువంటి అనుమతులు లభించలేదనే విషయం తెలియ వచ్చింది. కోళ్ల ఫారంనకు నాలుగు వైపులా ఉన్న రైతులు అధికారుల ముందు అభ్యంతరం వ్యక్తంచేశారు. గృహ నివాసాలకు పాటించవలసిన కనీస దూరం, మొదలగు నిబంధనలను కూడా పాటించలేదన్నారు. గ్రామపంచాయతీ అనుమతులు, డిటిసిపిఓ అనుమతులు మొదలగునవి ఏ విధమైన అనుమతులు లేనందున ఈ కోళ్ళ ఫారం పనులు వేంటనే నిలిపివేయాలని అధికారులు ఆదేశించారు. తదుపరి డిటిసిపిఓ అనుమతులతో పాటు గ్రామసభ నుంచి అనుమతి లభించిన తర్వాత మాత్రమే పనులను ప్రారంభించాలని గ్రామసభ అనుమతి లభించకపోతే ఈ కోళ్ళ ఫారాన్ని పూర్తిగా రద్దు చేసుకోవాలని కోళ్ళ ఫారం నిర్మిస్తున్న చిత్తలూరి సతీష్ గారికి అధికారులు ఆదేశాలిచ్చారు. తండావాసులు అధికారుల ముందు కోళ్ల ఫారం అసలే వద్దంటూ తమ ఆందోళనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భూక్యా ధరంసింగ్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా తండాకు అతి సమీపంలో చుట్టూ ఉన్న రైతులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్న పట్టించుకోకుండా దీనిని నిర్మిస్తున్నారన్నారు. బర్డ్ ఫ్లూ, డెంగ్యూ, చికెన్ గునియా, స్వైన్ ఫ్లూ, కరోనా లాంటి భయంకరమైన వైరస్ లు ఈ కోళ్ల ఫారాల ద్వారానే వస్తాయని వారన్నారు. ఈ కోళ్ల ఫారం పూర్తిగా నిర్మాణమైతే మా ఇంట్లో నివసించడానికి, మా భూమిలో మేము వ్యవసాయం చేయడానికి కూడా ఇబ్బందికరంగా మారుతుందని రాబోయే కాలంలో ఇక్కడి ప్రజల మనుగడ కష్టమవుతుందని తండావాసులు వాపోతున్నారు. ఈ కోళ్ల ఫారం



నిర్మిస్తున్న సతీష్ తండావాసులపై కేసులు పెట్టి, ఫోటోలు, వీడియోలు తీస్తూ ఇక్కడ ప్రజలకు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వారన్నారు. ఈ కోళ్ళ ఫారం పూర్తిగా రద్దు అయ్యేంతవరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని, పై అధికారులకు వినతి పత్రాలు ఇస్తూనే ఉంటామని వారన్నారు. ఎట్టి పరిస్థితులలో ఈ కోళ్లఫారాన్ని నిర్మించకూడదని దండవాసులు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూక్యా వెంకట్రాం, ఎంపీటీసీ భూక్యా క్రాంతి నాయకులు డాక్టర్ భూక్యా రాజారాం నాయక్, మాలోతు దేశిరాం, నూనావత్ కిషన్, నూనావత్ శంకర్, భూక్యా బుచ్చన్న, భూక్యా గోపాల్, భూక్యా కమల్ సింగ్, బదావత్ వీరన్న, మూడు బాలాజీ, భూక్యా వెంకన్న, నూనావత్ స్వామి, భూక్యా సంతోష్, భూక్యా రమేష్, ఆంగోతు సక్రు, మాలోతు రవి, భూక్యా బాలు, భూక్యా యాకు, నూనావత్ బాలు, జాటోత్ రమేష్, భూక్యా రవి, నూనావత్ సోములు, భూక్యా చందు, భూక్యా జవహర్, భూక్యా సుగుణమ్మ, భూక్యా గుండు, భూక్యా రమేష్, భూక్యా వసంత, మాలోత్ బుజ్జి, భూక్యా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ ఉత్సవాల ముగింపు వేడుకలలో పాల్గొన్న బి ఆర్ఎస్ నేతలు

**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**

యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకల్లో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను బి.అర్.ఎస్ పార్టీ జెండాను,ఆవిష్కరించారు.జిల్లా పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణరెడ్డి,ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతమహేందర్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బి.అర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్,జడ్పీ చైర్మన్ ఎలిమినేటి



సందీప్ రెడ్డి భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్,మాజీ ఎమ్మెల్యేలు,పైళ్ళ శేఖర్ రెడ్డి,బూడిద బిక్షమయ్య గౌడ్,జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ జడల,అమరేందర్,జిల్లా రైతు బంధు సమితి మాజీ చైర్మన్ కొల్పూల అమరేందర్,మాజీ మున్సిపల్ చైర్మన్ఎనబోయన అంజనేయులు,మాజీ వైస్ చైర్మన్ కిష్టయ్య,భువనగిరి జడ్పీటిసి సుబ్బారు బీరుమల్లయ్య, భువనగిరి పట్టణ బి.ఆర్.ఎస్ అధ్యక్షులు ఎ.వి కిరణ్,భువనగిరి రూరల్ మండల అధ్యక్షులు,జనగామ,పాండు,మూటకొండూర్ మండల అధ్యక్షులు బొట్ల యాదగిరి మాజీ మార్కెట్ చైర్మన్ లు, మాజీ జడ్పీటీసిలు, మాజీ యమ్.పి.పి లు, సింగిల్ విండో చైర్మన్ లుమాజీ రైతుబంధు అద్యక్షులు,మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సైనికుడు గుత్తా సీతారాం రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పలువురు



**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం :**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరుమండల కేంద్రంలో మాజీ సైనికుడు గుత్తా సీతారాం రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం ఆలేరు పట్టణంలో ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి,మిఠాయిలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ సర్పంచులు ఆకవరం మోహనరావు,సందుల సురేష్, కౌన్సిలర్ గుత్తా సమంత రెడ్డి , శాగంటి కృష్ణ, అదృష్టా రావ్, పరశు రాములు,చొప్పదండి శ్రీనివాస్, చిన్నా తదితరులు ఉన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులుగా గుర్తించినందుకు కృతజ్ఞతలు తెలిపిన ఉద్యమకారులు



**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం**



తెలంగాణ ఉద్యమకారులుగా రాష్ట్ర ప్రభుత్వం మమ్మల్ని గుర్తించి యాదాద్రి - భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం వారి ఆహ్వానం మేరకు సికింద్రాబాద్ పెరేడ్ మైదానంలో నిర్వహించిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో తుర్కపల్లి మండలం నుండి ఎరుకల వెంకటేష్ గౌడ్,సుంకరి శెట్టయ్య ,అరిగే మహిపాల్, లింగ%శీ%పల్లి రవి,గుండె బోయిన కృష్ణ మూర్తి, రవి, గుంటిపల్లి సత్తయ్య పాల్గొన్నాము. మాకు ఈ అవకాశం కలిపించిన సీఎం రేవంత్ రెడ్డికి,జేఏసీ పూర్వ అధ్యక్షులు కోదండరాంకి ,జేఏసీ జిల్లా అధ్యక్షుడు పూస శ్రీనివాస్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామనీ అన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిని మర్యాద పూర్వకంగా కలిసిన కల్లూరి

**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం**



బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్న దశాబ్ది వేడుకలలో భాగంగా సోమవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని జిల్లా అధ్యక్షులు కంచర్ల రామక్రిష్ణ రెడ్డిని మరియు మాజీ విప్, ఆలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్రా రెడ్డి.


## సౌమ్య మృతదేహానికి నివాళులర్పించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం :**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం యాదగిరిపల్లికి చెందిన గుడ్ల సౌమ్య అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా సౌమ్య మృతదేహానికి సోమవారం రోజు ఉదయం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. మే 27వ తేదీన మృతి చెందగా అమెరికా నుండి సౌమ్య మృతదేహన్నీ ఇండియాకు తీసుకరావటం కోసం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కృషి చేసారు.కాగా సౌమ్య మృతదేహం ఆదివారం రోజు రాత్రి యాదగిరిపల్లికి చేరుకోగా సోమవారం రోజు సౌమ్య మృతదేహానికి బీర్ల ఐలయ్య పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.ద

## పోతంశెట్టి వెంకటేశ్వర్లుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెసు నాయకులు




**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం :**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు అన్నకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పారీ మోటకొండూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్ మాజీ మండల అధ్యక్షులు సిరబోయిన మల్లేష్ యాదవ్ మోటకొండూరు టౌన్ అధ్యక్షులు అనంతుల నవీన్ రెడ్డి యూత్ కాంగ్రెస జిల్లా నాయకులు జంపాల నాగ చందర్ తదితరులు తెలిపారు.

## ప్లాంటేషన్ కోసం స్థలాన్ని పరిశీలించిన ఏపీఓ రమేష్



**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం :**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని డబుల్ బెడ్రూం గృహసముదాయముల వద్ద ఉపాధి హామీ పథకం ద్వారా మొక్కలు నాటటానికి స్థలాన్ని పరిశీలించిన ఉపాధి హామీ పథకం మండల అదనపు కార్యక్రమాధికారి బోడిగే రమేష్ గౌడ్,టెక్నికల్ అసిస్టెంట్ జమాండ్ల యాదిరెడ్డి, ఏఫ్ఏ వెల్మకన్నే సత్యనారాయణ, నగేష్, పాండు, మల్లేశం,లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించిన DK. అరుణ



**తరంగాలు-పాలమూరు**

రేపు జరగనున్న కౌంటింగ్ ప్రక్రియలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని ఎన్నికల అధికారులను కోరారు మహబూబ్ నగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి అరుణమ్మ. సోమవారం పాలమూరు యూనివర్సిటీలో పోలింగ్ కేంద్రాలను స్వయంగా పరిశీలించారు. కౌంటింగ్ కేంద్రాల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper

## సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో బిజెపి 400 పైచిలుకు సీట్లు సాధించాలని ప్రత్యేక పూజలు



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గ**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల పరిధిలోనీ నేలపట్ల గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయంలో బిజెపి గ్రామశాఖ,ఆధ్వర్యంలో 2024 సార్వత్రిక ఎన్నికల్లో రేపు జరగబోయే ఫలితాల్లో బిజెపి 400 పైచిలుకు సీట్లు సాధించాలని మళ్లీ నరేంద్ర మోడీ ప్రధానమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు,నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నేలపట్ల గ్రామశాఖ అధ్యక్షులు చౌట శివకుమార్ గౌడ్, భాజపా సీనియర్ నాయకులు పబ్బు కుమార్ గౌడ్,బుట్టి శ్రీను,పబ్బతి శేఖర్,చౌట సంపత్ కుమార్,చిన్నం రమేష్,చౌట శ్రీను, మద్దోజు,సత్యనారాయణ, పోతగోని అశోక్, కాసోజు కనుక చారి,చౌట దేవేందర్, బుట్టి లింగస్వామి, చిన్నం లింగస్వామి, పబ్బతి కిరణ్ కుమార్, పి.వినయ్ పి, సాయిరాం,ఎం.శివ,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ దశాబ్ది వేడుకల్లో భాగంగా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో బిఆర్ఎస్ నేతల పండ్లు పంపిణీ



**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం :**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్న దశాబ్ది వేడుకలలో భాగంగా సోమవారం రోజు ఆలేరు పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో మాజీ విప్, ఆలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మరియు మున్సిపల్ చైర్మన్ శంకరయ్యలతో పాటు పాల్గొని పేషంట్లకు పండ్లు పంపిణీ చేసి మనోధైర్యం చెప్పిన కల్లూరి రామచంద్రారెడ్డి .అలాగే ఆరోగ్య కేంద్రంలోని డయాలసిస్ సెంటర్ ను పరిశీలించి ఆరోగ్య సమస్యలు తెలుసుకొని వైద్యులకు సూచనలు చేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్రా రెడ్డి మరియు ఆలేరు నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు పాల్గొనడం జరిగింది.

## గోగుల గుట్ట తండలో పిడుగు పాటుకు రెండు జెర్సీ ఆవులు మృతి



**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం :**

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం గోగుల గుట్ట తండా గ్రామానికి చెందిన పాడి రైతు నిరుపేద కుటుంబానికి చెందిన ధరావత్ చందు నాయక్ రెండు జెర్సీ ఆవులు రాత్రి పిడుగుపాటుతో మరణించడం జరిగింది. మరణించిన ఆవులను చూసి కన్నీరు మున్నీరుగా రోధిస్తున్న కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్నిస్తున్న గ్రామస్తులు.

## బుగ్గ బీరప్ప కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన సాక్షర భారత్ కోఆర్డినేటర్లు.

**తరంగాలు-వలిగొండ**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పులిగిల్ల గ్రామంలో ఇటీవల ఆర్థిక సమస్యలతో ఆత్మహత్య చేసుకొని చనిపోయిన సాక్షర భారత్ కోఆర్డినేటర్ల మండల అధ్యక్షుడు బుగ్గ బీరప్ప కుటుంబానికి దశదిన కార్యక్రమంలో భాగంగా ఈరోజు మండల కోఆర్డినేటర్ మరియు వివిధ గ్రామల కో ఆర్డినేటర్లు 33000/వేల రూపాయల ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ కొమిరే బాలేశ్వర్ మరియు గ్రామ కోఆర్డినేటర్లు మస్కు నరసింహ, నీలం నరేందర్, బందెల రాజు, పోలెపాక బాలనరసింహ, మల్లం ధనమ్మ, కొత్తపెల్లి చైతన్య, రొయ్యల రజిత, పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం

**-నేలకొండపల్లి పర్యటనలో మంత్రి పొంగులేటి**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం నేలకొండపల్లి**

అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి భరోసా ఇచ్చారు. నేలకొండపల్లి మండలంలో సోమవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా కొత్తకొత్తూరు , మంగాపురం తండా, రాయగూడెం, అప్పలనరసింహాపురం, కొంగర, కట్టుకాచారం, బుద్దారం, చెరువుమదారం, రాజారాంపేట, అజయ్ తండా, భైరవునిపల్లి, తిరుమలపురం, పైనంపల్లి, రామచంద్రాపురం, సుర్దేపల్లి, పాత కొత్తూరు, చెన్నారం గ్రామాల్లో పర్యటించారు. ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశాల్లో మంత్రి మాట్లాడుతూ.. ఎన్నికల వేళ ఇచ్చిన మాట ప్రకారం న్యాయమైన కోరికలు అన్నీ నెరవేరుస్తామని స్పష్టం చేశారు. ఏడాదిలోపు పాలేరులోని అన్ని గ్రామాల్లో సీసీరోడ్లు పూర్తి చేస్తామని తెలిపారు. రూ.22.5 కోట్ల వ్యయంతో ఇందిరమ్మ ఇళు నిర్మిస్తామని తెలిపారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పాటు అయ్యాక రోహిణి కార్తెలోనే వర్షాలు కురుస్తున్నాయని అన్నారు. అనేక కష్టాలు, నష్టాలు పడి తనను మంచి మెజారిటీతో గెలిపించారని, ప్రజలు ఇచ్చిన అవకాశంతోనే తాను ఈ స్థాయిలో ఉన్నానని వెల్లడించారు. పార్లమెంట్ ఎన్నికల్లో పాలేరు నుంచి అత్యధిక మెజారిటీ రాబోతోందని చెప్పారు. గడిచిన పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో పేదవారికి ఒక్క ఇళ్లు కూడా ఇవ్వలేదని, అర్హులైన వారికి ఆసరా పెన్షన్ కూడా మంజూరు చేయలేదని విమర్శించారు. ఓడిపోయిన విషయాన్ని మరిచి బీఆర్ఎస్ నేతలు ఇంకా అహంకార ధోరణి ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు. కల్లబొల్లి మాటలతో ఇంకా ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. పదేళ్ల పాటు పేదలను విస్మరించిన బీఆర్ఎస్ పార్టీ నేతలకు ఓట్లు అడిగే హక్కు లేదని మండిపడ్డారు. స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలి





**-పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

మత సామరస్యానికి ప్రతీకగా ఖమ్మం జిల్లా వుందని, సోదర భావంతో మెలగడం మంచి సంప్రదాయమని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.బక్రీద్ పండుగ సందర్భంగా పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పీస్ కమిటీ సభ్యులతో సోమవారం శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ..బక్రీద్ పండుగ పర్వదినాలను శాంతియుత వాతావరణంలో పరస్పరం మతాలను గౌరవించుకుంటూ పండుగ జరుపుకోవాలని సూచించారు.సరిహద్దు రాష్ట్రాల మీదుగా వచ్చే అక్రమ రవాణా కట్టడికి కమిషనరేట్ పరిధిలో 7 చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి నిరంతరం తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రధానంగా నిబంధనలు విరుద్ధంగా పశువులు అక్రమ రవాణా జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, చట్టాన్ని ఏవరు కూడా తమ చేతుల్లోకి తీసుకొని శాంతిభద్రతలకు విఘాతం కల్పించే పరిస్థితులు తీసుకొనిరావద్దని అన్నారు. బక్రీద్ సందర్భంగా ఈద్గాలో ప్రార్థనకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకొా మున్సిపల్ అధికారులతో కలిసి సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా వివిధ మత పెద్దలు తమ అభిప్రాయాలను వెల్లడించి పోలీసు తీసుకుంటున్న ముందస్తు జాగ్రత్త చర్యకు తమవంతు సహకాహారం అందజేస్తామని అన్నారు.సమావేశంలో అడిషనల్ డీసీపీ లా ఆర్డర్ ప్రసాద్ రావు , ఏసీపీ ప్రసన్న కుమార్, గెంటెల విద్యసాగర్, కె. విజయపాల్ రెడ్డి, బి. రామకృష్ణ, యండీ అసాద్, ఎస్ డి. అయూబ్, యండీ. మొహియుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం పోలీస్ కమీషనరేటు పరిధిలో షీ టీమ్ నిఘా

**-పోలీస్ కమీషనర్ సునీల్ దత్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

పోలీస్ కమీషనరేటు పరిధిలో షీ టీమ్ బృందంతో నిఘా పెంచామని పోలీస్ కమీషనర్ సునీల్ దత్ అన్నారు. మహిళలు, విద్యార్థినులు ఈవ్‌టీజింగ్‌కు గురైతే షీ టీమ్ సెల్ నెంబర్ 8712659222 కు సమాచారం ఇవ్వాలని పోలీస్ కమీషనర్ సునీల్ దత్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.అదేవిధంగా సోషల్ మీడియా వేదికగా మహిళలను వేధిస్తే కఠిన చర్యలు తీసుకొంటామని, బాధితులు వెంటనే స్పందించి షీ టీమ్ ను సంప్రదించాలి అని సూచించారు. ఇటీవల తల్లాడ ప్రాంతానికి చెందిన ఓ యువతికి సోషల్ మీడియా (ఇంస్టాగ్రామ్) ద్వారా ఒక వ్యక్తి స్నేహంగా ఉంటూ.. ఇప్పుడు అడిగిన డబ్బులు ఇవ్వకపోతె ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో పెడతానంటూ.. బ్లాక్ మెయిల్ చేయడంతో సదరు యువతి షి టీమ్ ను సంప్రదించగా నిందితుడిపై తల్లాడ పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు చేయించడం జరిగిందని తెలిపారు. వేధించే పోకిరిలపై బాధిత మహిళలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని సూచించారు. బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు, స్కూళ్లు, కాలేజీలు, కూరగాయల మార్కెట్లు, బహిరంగ ప్రదేశాలలో షీ టిమ్స్ మఫ్టీలో తిరుగుతూ...నిఘా పెట్టినట్లు తెలిపారు.ఈ ఏడాది మే నెలలో 13 ఫిర్యాదులు వచ్చాయని ఇందులో మూడు ఎఫ్ ఐ ఆర్ చేయగా మరో మూడు పెట్టి కేసులుగా నమోదు చేయడం జరిగిందని, మరో ఐదుగురికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా 48 అవగాహన కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు, మహిళలకు చైతన్య పరిచినట్లు తెలిపారు.

# లోకసభ ఓట్ల లెక్కింపు నేపథ్యంలో 144 సెక్షన్

**-మంగళవారం ఉదయం 6 గంటల నుండి, బుదవారం ఉదయం 6 గంటల వరకు**

**-పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

లోక్‌సభ సాదారణ ఎన్నికల ఓట్ల లెక్కింపు నేపథ్యంలో ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో 144 సెక్షన్ విధించినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ నేపథ్యంలో గుంపులుగా గుమికూడి ఉండరాదని,ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, నిర్వహించరాదని పెర్కొన్నారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. ఓట్ల లెక్కింపు కేంద్రానికి 200 మీటర్ల లోపు ఐదుగురు కంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడటం నిషేధం.లెక్కింపు కేంద్రానికి కిలోమీటర్ దూరం వరకు ఆత్మరక్షణ పేరుతో కర్రలు, తుపాకులు,మారణాయుధాలతో సంచరించడం నిషేధం.బహిరంగ ప్రదేశాల్లో షామియానాలు, పందిళ్లు వంటి తాత్కాలిక నిర్మాణాలు చేపట్టడానికి అనుమతి లేదన్నారు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆంక్షల సమయంలో మైకులు, స్పీకర్ల ద్వారా ప్రజలను ఉద్దేశించి ప్రసంగాలు చేయడం నిషిద్ధం, 5 గురు వ్యక్తులు వున్నా, వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ప్లకార్డులు, చిత్రాలు, గుర్తులు ప్రదర్శించడం,చట్టబద్ధమైన అధికారానికి భంగం కలిగించే లేదా ధిక్కరించే నేరానికి దారితీస్తే కఠిన చర్యలు తప్పవని సునీల్ అన్నారు.

# పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య గెలుపు ఖాయం

**-కాంగ్రెస్ వర్కర్స్ కమిటీ ప్రెసిడెంట్ అడుప మహేష్**




**తరంగాల/ వరంగల్ జిల్లా ప్రతినిధి:** వరంగల్ వర్ధన్నపేట నియోజకవర్గం శాసనసభ్యులు కెఆర్, నాగరాజు ఆదేశాల అనుసారంగా 14 డివిజన్ విలేకరుల సమావేశంలో సోమవారం కాంగ్రెస్ వర్కర్స్ కమిటీ జిల్లా ప్రెసిడెంట్ అడుప మహేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య అత్యధిక 20వేల మెజార్టీతో గెలుస్తుందని అన్నారు. ప్రజలు పార్లమెంటు సభల్లో తోటి ఆడబిడ్డను పంపిస్తున్నారని ప్రజలు ఆశీర్వాదంతో గెలుస్తుందని బిజెపి బిఆర్ఎస్ ఎన్ని కుట్ర కుతంత్రాలు చేసిన ప్రజలు నేడు తీర్పునిస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో ఏనుమాముల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయిలో సత్తా చాటిన ఎక్సెలెంట్ విద్యార్థులు

**-పాలిటెక్నిక్ టెక్నిక్ ప్రవేశ పరీక్ష లో ప్రతిభ చాటిన ఎక్సెలెంట్ బాషా హై స్కూల్ విద్యార్థులు సుశాంత్, రాంచరణ్**

**-రాష్ట్ర స్థాయిలో ఎంట్రన్స్ పరీక్ష లో స్టేట్ ఐదవ ర్యాంక్ సాధించిన ఎక్సెలెంట్ విద్యార్థి సుశాంత్**

**- రాష్ట్ర స్థాయిలో 5వ,722 వ ర్యాంకులను సొంతం చేసుకున్న ఎక్సెలెంట్ ఇద్దరు విద్యార్థులు**





**పినపాక,/తరంగాలు** విద్యార్థుల ఎంతో ఆసక్తి గా ఎదురు చూస్తున్న పాలిసెట్ 2024 జూన్ 3న ఫలితాలు విడుదలయ్యాయి.. జూన్ 3న మధ్యాహ్నం 12 గంటలకు తెలంగాణ పాలిటెక్నిక్ ప్రవేశ ఫలితాలు అధికారులు విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 82,809 మంది విద్యార్థులు హాజరయ్యారు. పినపాక మండలం లో గల ఎక్సెలెంట్ బాషా హై స్కూల్ విద్యార్థి ఉప్పాక గ్రామానికి చెందిన సుశాంత్, రాజుపేట గ్రామానికి చెందిన మరొక విద్యార్థి ఎన్ రాంచరణ్ రాష్ట్ర స్థాయిలో పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష లో ప్రతిభ చాటి ఐదవ ర్యాంక్ అంతే కాకుండా రాష్ట్ర స్థాయిలో మరొక విద్యార్థి 772 ర్యాంక్ సాధించారు. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో వరుసగాఎక్సెలెంట్ బాషా హై స్కూల్ ఎన్నో విజయాలు సొంతం చేసుకుంటున్నది అని, ఎక్సెలెంట్ బాషా హై స్కూల్ విద్యార్థులకు కాన్సెప్ట్ ఆధారంగా పాఠాలు బోదిస్తారని డైరెక్టర్ బండారు నరేంద్ర, ప్రిన్సిపాల్ సురేష్ సంయుక్త ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా ఎక్సెలెంట్ బాషా హై స్కూల్ యాజమాన్యం విద్యార్థులను సత్కరించారు.. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో 5వ ర్యాంక్ వచ్చినందుకు చాలా సంతోషం గా ఉందని, ఇందుకు గాను నాకు సహకరించిన పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎక్సెలెంట్ గ్రూప్ అఫ్ స్కూల్స్ చైర్మన్ ఎండీ యూసఫ్ షరీఫ్, కరస్పాండెంట్ ఎండీ ఖాదర్, డైరెక్టర్స్ ఎండీ యాకుబ్ షరీఫ్, ముక్కు నర్సారెడ్డి, బండారు నరేంద్ర ప్రిన్సిపాల్ సురేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇటుక బట్టీల అక్రమ మట్టి తవ్వకాలు...!





**-వ్యవసాయ భూములలో ఇటుక బట్టీల పరిశ్రమలు**

**-అనుమతులు లేకుండానే చెరువులో మట్టి తవ్వకాలు**

**తరంగాలు/కేసముద్రం/** కేసముద్రం గ్రామ శివారులలో కొందరు అనుమతులు లేకుండా ఇటుక బట్టీల పరిశ్రమలు స్థాపించి అక్రమంగా ఇటుకలు తయారు చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు./కేసముద్రం విలేజ్ పెద్ద చెరువు పరిసర ప్రాంతాలలో వ్యవసాయ భూములలో నాల కన్వర్షన్ లేకుండా వ్యవసాయ భూములలో అక్రమంగా ఇటుకల తయారీ పరిశ్రమలు స్థాపించారని ఎలాంటి అనుమతులు లేకుండా దర్జాగా ఇటుక బట్టీల పరిశ్రమల దందాలు సాగిస్తున్నారని ప్రజలు బహటంగానే చర్చించుకుంటున్నారు. కేసముద్రం విలేజ్ పెద్ద చెరువులో ఎలాంటి అనుమతులు లేకుండా నల్ల రేగడి మట్టి తవ్వకాలు చేపడుతున్నారని పగలు రాత్రి అని తేడా లేకుండా మమ్మల్ని అడిగే వారే లేరని ఇష్టారాజ్యంగా నల్ల మట్టి తవ్వకాలు చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇంతటి అక్రమ దందా జరుగుతున్న కేసముద్రం విలేజ్ గ్రామపంచాయతీ అధికారి పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. మండల రెవెన్యూ అధికారులు అక్రమంగా చెరువులలో మట్టి తవ్వకాలు జరుగుతుంటే ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇటుక బట్టీల పరిశ్రమలు ఇటుకల తయారీ కోసం సరైన అనుమతులు లేకుండానే ఇటుక బట్టీల పరిశ్రమలు స్థాపిస్తున్నారని మండల రెవెన్యూ అనుమతులు కాలుష్య నివారణ అనుమతులు మైనింగ్ , లేబర్, మరియు విద్యుత్ అధికారుల ఇవన్నీ సక్రమంగా పొందిన తర్వాతే ఇటుకల పరిశ్రమలు స్థాపించాలని పలువురు బాహటంగానే చర్చించుకుంటున్నారు. కానీ ఇవేమీ మేము పాటించమన్నట్లుగా దర్జాగా జీరో దందా చేస్తున్నారని ఇటుక బట్టీల వ్యవహారాలు ఎంత జరుగుతున్న అధికారులు ఇలాంటి వారి పట్ల చర్యలు చేపట్టకపోవడం ఏంటని పలువురు విమర్శిస్తున్నారు. వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా కన్వర్షన్ చేసుకున్న తర్వాతే ఆ భూములలో కమర్షియల్ సంబంధించిన వ్యాపారాలు పరిశ్రమలు స్థాపించాలని కానీ మండల రెవెన్యూ నిబంధనలు తుంగలో తొక్కి వ్యవసాయ భూములలో అక్రమంగా ఇటుక బట్టీల పరిశ్రమలు నిర్వహిస్తూ వాల్టా చట్టాన్ని తుంగలో తొక్కుతూ పరిశ్రమలు నడిపిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇటుకల తయారీ కోసం గ్రామాలలోని చెరువుల నుండి వాగుల నుండి ప్రభుత్వ స్థలాల నుండి అక్రమంగా నల్ల రేగడి మట్టిని రాత్రి పగలు అని తేడా లేకుండా నల్ల రేగడి మట్టిని తవ్వుతూ చెరువులను నాశనం చేస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ఇటుక బట్టీల పరిశ్రమల లో విద్యుత్ అధికారుల పర్మిషన్ తీసుకొని ఇండస్ట్రియల్ మీటర్ కనెక్షన్ పొంది పరిశ్రమలలో విద్యుత్ వినియోగించుకోవాలని నియమ నిబంధనలు ఉన్నప్పటికీ అవేమీ పాటించకుండా వ్యవసాయ బావుల మోటార్ విద్యుత్ ను ఉపయోగిస్తున్నారని అలాగే రాత్రి వేళల్లో ఇటుకలు తయారు చేస్తూ వందల కొద్ది వీధి లైట్లు అమర్చి విద్యుత్ చౌర్యానికి పాల్పడుతుంటే విద్యుత్ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ, మైనింగ్, విద్యుత్ అధికారులు తక్షణమే స్పందించి అక్రమ ఇటుక బట్టీల పరిశ్రమల యజమానుల పట్ల చర్యలు చేపట్టి చెరువులను కాపాడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి జాతీయ జెండా ఆవిష్కరించిన జడ్పీ చైర్మన్





**తరంగాలు ప్రతినిధి/ఆలేరు నియోజకవర్గం :** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అనంతరం సమావేశంలో పాల్గొన్న జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి,బిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి,బిఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థులు క్యామ మల్లేష్ , మాజీ శాసనసభ సభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, పైళ్ల శేఖర్ రెడ్డి, బూడిద బిక్షమయ్య గౌడ్ మరియు మండల నాయకులు పాల్గొన్నారు.

# మరణించిన వ్యక్తి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**-అందజేసిన సాక్షర భారత్ కో ఆర్డినేటర్లు.**



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో ఇటీవల ఆర్థిక సమస్యలతో ఆత్మహత్య చేసుకొని చనిపోయిన సాక్షర భారత్ కోఆర్డినేటర్ల మండల అధ్యక్షుడు బుగ్గ బీరప్ప కుటుంబానికి దశదిన కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల కోఆర్డినేటర్ మరియు వివిధ గ్రామల కో ఆర్డినేటర్లు 33,000/వేల రూపాయల ఆర్థిక సహాయంఅందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ కొమిరే బాలేశ్వర్ మరియు గ్రామ కోఆర్డినేటర్లు మస్కు నరసింహ, నీలం నరేందర్,బందెల రాజు,పోలెపాక బాలనరసింహ,మల్లం ధనమ్మ,కొత్తపెల్లి చైతన్య,రొయ్యల రజిత,తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలలు సందర్శించిన... డి ఈ ఓ





**తరంగాలు/కేసముద్రం/** అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పురోగతి పరిశీలనలో భాగంగా కేసముద్రం మండలంలోని వివిధ పాఠశాలలను మహబూబాబాద్ జిల్లా విద్యాధికారి పి.రామారావు సోమవారం సందర్శించారు. ఎన్.టి.ఆర్. నగర్ ప్రాథమిక పాఠశాల, ఉప్పరపల్లి ప్రాథమిక పాఠశాల, ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల, పడమటి తండ ప్రాథమిక పాఠశాల, మరియు కేసముద్రం విలేజ్ ఉన్నత పాఠశాలలో ఉన్న జిల్లా పాఠ్య పుస్తకాల గోదాంను పరిశీలించడం జరిగింది. అమ్మ ఆదర్శ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అందుబాటులో ఉండి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయించాలని అన్నారు. వీరివెంట ప్రత్యేక అధికారి శ్రీనాథ్ , ప్రభుత్వ పరీక్షల విభాగం అసిస్టెంట్ కమీషనర్ మందుల శ్రీరాములు , మండల నోడల్ ఆఫీసర్ కొత్త జగన్మోహన్ రెడ్డి, మాజీ ప్లానింగ్ కోఆర్డినేటర్ డాక్టర్ విత్తనాల సుధాకర్ , అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మానస, ఎం.ఐ.ఎస్.కో ఆర్డినేటర్ షేక్ ఖాదర్, ఉపాధ్యాయులు ఏకాంబరం ఉన్నారు.

# గొట్టెల్ల గ్రామం వద్ద వాహన తనిఖీలు చేపట్టిన ఏడూళ్ల బయ్యారం ఎస్సై.



**పినపాక /తరంగాలు** ఏడూళ్ల బయ్యారం ఎస్సై టి.వెంకటప్పయ్య తన సిబ్బందితో సోమవారం సాయంత్రం గొట్టెల్ల గ్రామం వద్ద వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారుల యొక్క లైసెన్స్, వాహన ధ్రువపత్రాలను పరిశీలించారు.సరైన ధ్రువపత్రాలు లేని వాహన దారులకు ఫైన్ విధించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని అన్నారు.అతిక్రమించిన వారికి కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పేదలకు నిత్యవసర వస్తువులు పంపిణి చేస్తున్న



**మహబూబాబాద్ /తరంగాలు న్యూస్** గ్లోబల్ పీస్ ఫౌండేషన్ మరియు బాలు నాయక్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంస్థ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రముఖ సామాజిక వేత్త అందరివాడు, మహాత్మ గాంధి జాతీయ అవార్డు గ్రహీత, తెలంగాణ స్టేట్ సేవా రత్న అవార్డు గ్రహీత, డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ నేషనల్ అవార్డు గ్రహీత, మహాత్మ జ్యోతి రావు ఫూలే జాతీయ అవార్డు గ్రహీత, లైఫ్ టైమ్ గోల్డెన్ అచీవ్మెంట్ అవార్డు గ్రహీత, నేషనల్ యూనిటీ అవార్డు గ్రహీత, మదర్ థెరిసా మెమోరియల్ జాతీయ అవార్డు గ్రహీత, ప్రపంచ శాంతి అవార్డుల గ్రహీత భూక్యా బాలు నాయక్ గారు ముఖ్య అతిథిగా పాల్గొని మహబూబాబాద్ లోని స్థానిక కురివి గేట్ ఫ్లైఓవర్ బ్రిడ్జి క్రింద తలదాచుకోని జీవనం గడుపుతున్న నిరుపేదలకు అనాధలకు వితంతువులకు వృద్ధులకు వికలాంగులకు బియ్యం, కూరగాయలు ,నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు ఇలాంటి వారికి సహాయం చేసినప్పుడే సమాజం మనుగడ సాధిస్తుందన్నారు ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు దాతలు ముందుకు వచ్చి ఇలాంటి నిరుపేదలను ఆదుకోవాలని కోరారు, వీరి కొరకు రాష్ట్ర ప్రభుత్వం నివాస గృహాలు కట్టించి వీరి పిల్లలకు ఉచిత విద్యను అందించాలన్నారు ఈ యొక్క కార్యక్రమంలో గుగులోత్ వేణు గోపాల్ నాయక్, భూక్యా సురేందర్ నాయక్, భూక్య సురేష్, సాయి, భరత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లాలో పోలీస్ యాక్ట్ అమలు

## -జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్



**జగిత్యాల ప్రతినిధి, తరంగాలు :**
జగిత్యాలజి జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకుని నెల రోజుల పాటు జూన్ 30 వరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ సన్ ప్రిత్ సింగ్ తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు . శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా , ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. సూచించారు. ఈ విషయంలో జిల్లా ప్రజలు పోలీసు వారికి సహకరించి శాంతిభద్రతల పరిరక్షణకుకృషి చేయాలని సూచించారు. నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని ఎస్పీ సూచించారు.

# జిల్లా పోలీస్ సేవలు అభినందనీయం.





**-జగిత్యాల జిల్లా ఎస్పీ సంప్రీత్ సింగ్**
**-సమర్థవంతమైన విధుల నిర్వహణతోనే అద్భుత ఫలితాలు**
**-జిల్లా పోలీసుల ఆత్మీయ సమ్మేళనం లో జిల్లా ఎస్పీ**

**జగిత్యాల ప్రతినిధి, తరంగాలు :**
జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఇన్సిడెంట్ ఫ్రీ గా లోక్ సభ ఎన్నికల నిర్వహణలో పోలీస్ అధికారులు, సిబ్బంది కృషి అభినందనీయమని జిల్లా ఎస్పీ సంప్రీత్ సింగ్ అన్నారు.సోమవారం విరుపాక్షి గార్డెన్ జిల్లా పోలీసుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తిగా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల విధుల నిర్వహణలో అధికారులు, సిబ్బంది శ్రమించిన తీరు స్ఫూర్తిదాయకంగా నిలిచిందని అన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన రోజు నుండి పోలింగ్ ముగిసే వరకు అధికారుల, సిబ్బంది క్రమశిక్షణతో అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించడం వల్లే ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించడం జరిగింది అన్నారు. అవసరమైన ప్రదేశాల్లో చెక్ పోస్టు ఏర్పాటు చేసే తనిఖీ లు చేయడం ద్వారా అన్ని రకాల అక్రమ తరలింపులు అడ్డుకోవడం సాధ్యమైందని అన్నారు.
ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో విధులను మరింత సమర్థవంతంగా నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ సందర్భంగా ఇన్సిడెంట్ ఫ్రీ ఎన్నికల నిర్వహణ లో కృషి చేసిన అధికారులకు, సిబ్బందికి ప్రశంస పత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు వినోద్ కుమార్, భీమ్ రావు ,డిఎస్పి లు రవీంద్ర కుమార్, రఘు



చంధర్, ఉమా మహేశ్వర రావు, డిసిఆర్బీ,ఎస్బి, సీసీఎస్ ఐటి కోర్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, నాగేశ్వర రావు, లక్ష్మీనారాయణ , రఫీక్ ఖాన్, మరియు సి.ఐ లు వేణుగోపాల్, రామ్ నరసింహారెడ్డి,రవి, సురేష్ , నవీన్, ఆర్ ఐ లు జనీ మియ, రామక్రిష్ణ, వేణు ఎస్.ఐ లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టణపరిశుభ్రతతో మెరుగుపరుద్దాం..

**-పట్టణంలో పారిశుధ్యంపై స్పెషల్ డ్రైవ్**
**-మున్సిపల్ ఛైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్..**

**జగిత్యాల టౌన్/ తరంగాలు**
ఓ శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ ద్వారా జగిత్యాలను పరిశుభ్రత తో మరింత మెరుగుపరుస్తామని అడువాల జ్యోతి అన్నారు.సోమవారం పారిశుధ్యంపై స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని మున్సిపల్ ఛైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ నిర్వహించారు.జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ప్రాంతం నుంచి పలు విధుల్లో ఉన్న రోడ్లపై మురుగునీరు నిల్వకుండా చర్యలు చేపట్టాలని, చెత్తను రోడ్లపై వేయకుండా మున్సిపల్ ట్రాక్టరులో వేయాలని ప్రజలకు సూచించారు.రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని సీజనల్ వ్యాధులను పారదోలేందుకు



మున్సిపల్ ఛైర్పర్సన్ ఈ స్పెషల్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.మున్సిపల్ ఛైర్పర్సన్ స్పెషల్ డ్రైవ్లో పాల్గొని, పారిశుద్ధ్య కార్యక్రమాలను పర్యవేక్షించారు. పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదన్నారు.డోర్ టు డోర్ చెత్త సేకరణ వాహనలను ప్రతీరోజు నడిపేలా చూడాలని సూచించారు.అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని చెప్పారు.శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ లో రోడ్ల వెంబడి ఉన్న చెత్తను, పిచ్చి మొక్కలను తొలగించి, డ్రైనేజీలు ఎప్పటి కప్పుడు శుభ్రపరుస్తూ సీజనల్ వ్యాధులకు దూరం ఉండాలంటే వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని ప్రజలకు తెలియజేయాలని శానిటేషన్ అధికారులు సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో 38వ వార్డు కౌన్సిలర్ దాసరి లావణ్య 12వ వార్డు కౌన్సిలర్ నక్క జీవన్ శానిటేషన్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో గేదె మృతి



**భీమారం తరంగాలు**
జగిత్యాల జిల్లాట భీమారం మాండలం గోవిందారం గ్రామానికి చెందిన గొంటి నల్లగొండయ్య గేద మందాటిమీద ప్రమాదవశత్తు విద్యుత్ ట్రాన్సార్మర్ వైర్లకు తగిలి గేదె అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది ఈ సంఘటన స్థలాన్ని ఎంపీటీసీ నెల్లుట్ల పూర్ణిమ ప్రభాకర్ సందర్శించి అధికారులకు తెలియజేయడం జరిగింది. గేద రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం ఆదుకొని మాకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

# ఓ బి సి,ఎం బి సి వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయులు గోపినాథ్ ముండే.

**-గోపినాథ్ ముండే జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహించాలి**
**-తెలంగాణ వంజరి సేవా సంఘం డిమాండ్**

**సికింద్రాబాద్ ప్రతినిధి, తరంగాలు :**
దేశవ్యాప్తంగా ఉన్న ఓ బి సి, ఎం బి సి వర్గాల హక్కుల కొరకు జీవితాంతం పోరాడి దేశ క్రియాశీల రాజకీయాల్లో చెరగని ముద్రలేసిన మహనీయులు లోకప్రియ నేత స్వర్గీయ గోపినాథ్ ముండే అని తెలంగాణ వంజరి సేవా సంఘం నాయకులు పేర్కొన్నారు. గోపినాథ్ ముండే జయంతి, వర్ధంతి కార్యక్రమాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని తెలంగాణ వంజరి సేవా సంఘం డిమాండ్ చేసింది. గోపీనాథ్ ముండే పదవ వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం సికింద్రాబాద్ లో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో వంజరి సేవా సంఘం నాయకులు ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోపినాథ్ ముండే బడుగు బలహీన



వర్గాల హక్కుల కొరకు జీవితాంతం కృషి చేసి పార్లమెంటులో తన గళాన్ని వినిపించి చరిత్రలో నిలిచిన మహనీయుడని కొనియాడారు.భారత దేశ పౌరులందరు కులాలు, మతాలకు అతీతంగా ఆమహనీయున్ని స్మరించుకోవాలన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు గోపినాథ్ ముండే జయంతి,వర్ధంతులను అధికారికంగా నిర్వహించాల్సిన ఆవష్యకత ఎంతైనా ఉందని తెలంగాణ వంజరి సేవా సంఘం నాయకులు గుర్తు చేశారు. గోపీనాథ్ ముండే కన్నకలలు నిజం కావాలంటే దేశవ్యాప్తంగా "ఒకే కులానికి ఒకే రిజర్వేషన్" అన్న విధానం అమల్లోకి తీసుకువచ్చి తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల్లో ఉన్న వంజరి కులస్తులకు డి. ఎన్.టి హోదా కల్పించాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము వంజరి కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, పేదరికంలో మగ్గుతున్న వంజరి కులస్తులకు ప్రత్యేక ఆర్థిక సహకారాన్ని అందించాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత వంజరి సేవా సంఘం జాతీయ ఉపాధ్యక్షులు సాల్వేరు కృష్ణ వంజరి, తెలంగాణ వంజరి సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎదుగని శంకర్ నారాయణ ప్రధాన కార్యదర్శి ధాత్రిక ధర్మరాజు, ఉపాధ్యక్షులు వై హరినాథ్, కార్యదర్శి దౌరే గంగరాజు,తెలంగాణ ఉద్యోగుల సంఘం నాయకుడు కాలేరు సురేష్, వంజరి టుడే ఎడిటర్ కాలేరు రూపా జ్యోతి, ఏమికే సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాంస్కృతిక కళాకారుడు మల్లిక్ తేజ పై ఫిర్యాదు



**జగిత్యాల టౌన్/ తరంగాలు**
తెలంగాణ రాష్ట్ర గీతం ...జయ జయహే తెలంగాణపై ముఖ్యమంత్రి నిర్ణయానికి వ్యతిరేకంగా మాట్లాడిన తెలంగాణ సాంస్కృతిక కళాకారుడు యస్.వి. మల్లిక్ తేజపై యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గుండ మధు మాట్లాడుతూ మల్లిక్ తేజ ప్రభుత్వ ఉద్యోగి అయి ఉండి ముఖ్యమంత్రి నిర్ణయానికి వ్యతిరేకంగా మాట్లాడినందుకు అతన్ని వెంటనే ఉద్యోగం నుండి తొలగించాలని కోరారు.ఈ ఫిర్యాదులో జగిత్యాల జిల్లా యూత్ అధ్యక్షులు గుండ మధు,అసెంబ్లీ జనరల్ సెక్రటరీ ఆసది హరీష్ ,రజ్జిబాబా, టౌన్ వైస్ ప్రెసిడెంట్ కొండ్ర రాజేష్ , యూత్ నాయకులు మధుకర్ రెడ్డి, వినయ్, అద్నాన్, రవి, నారపాక రెడ్డి, ప్రణయ్ ఉన్నారు.

# పెట్రోల్ బంకు ప్రారంభోత్సవం లో మరియు బీరప్ప పండుగలో పాల్గొన్న పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ అన్న

**వలిగొండ తరంగాలు యాదాద్రి**
నల్లగొండ జిల్లా, గట్టుప్పల్ మండలం లో కుండే వెంకటేష్ జయం ఫిల్లింగ్ స్టేషన్ ని ప్రారంభించిన భువనగిరి బి ఆర్ ఎస్ పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ అన్న మరియు గట్టుప్పల్ మండలంలో గొల్ల కురుమల ఆహ్వానం మేరకు శ్రీశ్రీ బీరప్ప స్వామి కామరతి దేవి కళ్యాణం లో పాల్గొని వారిని దర్శించుకున్న భువనగిరి బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ అన్న ఆయనను ఘనంగా శాలువతో సన్మానించారు ఈ కార్యక్రమంలో వలిగొండ మండల మాజీ మార్కెట్ చైర్మన్ కునపురి కవిత రాములు గొల్ల కురుమ నాయకులు కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు



# వాటర్ ట్యాంక్ లో శవం సంఘటనపై విచారణకు ఆదేశం

## -కలెక్టర్ దాసరి హరిచందన

**నల్లగొండ ప్రతినిధి తరంగాలు**
నల్గొండ పట్టణంలో వాటర్ ట్యాంకులో శవం సంఘటనపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్రను విచారణ అధికారిగా నియమించిన జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన. సంఘటనపై పూర్తిస్థాయిలో విచారణ నిర్వహించి నివేదిక సమర్పించాలని ఆదేశం.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



వలిగొండ- తరంగాలు యాదాద్రి

భువనగిరి బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అనంతరం సమావేశంలో పాల్గొన్న గౌరవ జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ శ్రీ ఎలిమినేటి సందీప్ రెడ్డి, బి ఆర్ ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు శ్రీ కంచర్ల రామకృష్ణారెడ్డి, బిఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థులు శ్రీ క్యామ మల్లేష్ మాజీ శాసనసభ సభ్యులు శ్రీమతి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి , శ్రీ పైళ్ల శేఖర్ రెడ్డి , శ్రీ బూడిద బిక్షమయ్య గౌడ్ జిల్లా నాయకులు మొగుళ్ల శ్రీనివాస్ గౌడ్ వలిగొండ మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి మాజీ మార్కెట్ చైర్మన్ కునపురి కవిత రాములు రైతు సమన్వయ సమితి అధ్యక్షురాలు పడమటి మమత నరేందర్ రెడ్డి వలిగొండ పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ అఫ్రోజ్ మండల నాయకులు కళ్లెం మారయ్య ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎడవెల్లి శాంతికుమార్ బల్గురి నరేష్ రెడ్డి పబ్బు వెంకటరమణ. మోతే సాంబ వెంకటేశం. మల్లేశం పోలేపాక సత్యనారాయణ మరియు మండల నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా హరీష్ రావు జన్మదిన వేడుకలు





**- మాజీ మంత్రి జన్మదినం పురస్కరించుకొని ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన హత్నూర మాజీ సర్పంచ్ జయశ్రీ శివశంకర్ రావు**

హత్నూర - తరంగాలు

మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు జన్మదిన వేడుకలు సోమవారం హత్నూర మండల కేంద్రంలోని హత్నూర గ్రామంలో మాజీ సర్పంచ్ జయశ్రీ శివ శంకర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. హత్నూర గ్రామ బిఆర్ఎస్ నాయకులు, ప్రజలు కలిసి కేక్ కట్ చేసి హరీష్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, నాయకులు ఒకరికొకరు కేకు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా స్టార్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సంగారెడ్డి మరియు హత్నూర మాజీ సర్పంచ్ జయశ్రీ శివశంకర్ రావు ఆధ్వర్యంలో సంయుక్తంగా ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఉచిత రక్త పరీక్షతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. క్యాంపుకు 275 మంది అనారోగ్య సమస్యల గురించి చూపించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ జయశ్రీ శివ శంకర్ రావు మాట్లాడుతూ హరీష్ రావు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. మాజీ మంత్రి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపి, అభివృద్ధి,సంక్షేమాలకు చిరునామాగా నిలిచిన హరీష్ రావు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ప్రజల దీవెనలతో హరీష్ రావు నిండు నూరేళ్లు జీవించాలని అన్నారు. హరీష్ రావు నాయకత్వంలో ప్రజల ఆశీర్వాదం ద్వారా ముందుకు సాగుతామని. రాబోయే కాలంలో తప్పకుండా బిఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుంది బిఆర్ఎస్ పాలనలో ప్రజలే అధిష్టానం అని అన్నారు. ప్రజలకు అండగా ఉండేది బిఆర్ఎస్ పార్టీనే అని అన్నారు.ఆ భగవంతుడు హరీష్ రావుకు మరింత ధైర్యాన్ని మనోబలాన్ని ఇస్తూ ప్రజల అండ దండలతో ముందుకు నడిపించే విధంగా నిండు నూరేళ్లు ఉండాలని ఆ భగవంతుని ప్రార్థించామన్నారు.ఈ కార్యక్రమంలో స్టార్ ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ సందీప్, డాక్టర్ ఎస్తేరు, డాక్టర్ శ్రీకాంత్, కిషోర్, వంశీ తోపాటు మాజీ సర్పంచ్ మహంకాళి నాగేష్, మాజీ జెడ్పిటిసి మైసగళ్ళ ఆశయ్య, గొల్ల యాదయ్య, ఆకుల మానయ్య, నీరుడి యాదగిరి,సరాప్ మధు,కుమ్మరి కుంట సుధాకర్, మన్నే యాదగిరి, ఎండి కాజా, జహీర్, మహమ్మద్ సాబీర్, నందిగామ వినోద్ కుమార్, మన్నె దశరథ తోపాటు కార్యకర్తలు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా బిఆర్ఎస్ పార్టీ జెండా ను ఆవిష్కరించిన బి ఆర్ ఎస్ నాయకులు

వలిగొండ - తరంగాలు

భువనగిరి పట్టణ కేంద్రంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా కెసిఆర్ నాయకత్వములో యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను మరియు బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగురవేసి అనంతరం భువనగిరి పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు బ్రెడ్ ప్యాకెట్లను పంచడం జరిగింది భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి, మాజీ ప్రభుత్వ విప్ మరియు ఆలేరు మాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత రెడ్డి, జడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి, బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యమా మల్లేశం, ఆలేరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి గార్లు మాట్లాడుత ఆనాటి తెలంగాణ ఉద్యమ రథసారది మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు నాయకత్వంలో 2001 నుండి తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు బిల్లును పార్లమెంటు సమావేశంలో ప్రవేశపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడం జరిగిం తెలంగాణ మొట్టమొదటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారు 2014 నుండి 2023 (10 సంవత్సరాలు) ముఖ్యమంత్రిగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి బంగారు తెలంగాణ దిశగా పనిచేయడం జరిగింది. ఇప్పుడున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమం అంటే ఏంటో తెలియని వ్యక్తి రేవంత్ రెడ్డి. దొంగ హామీలు వచ్చి మాయమాటలు చెప్పి అడ్డగోలుగా పథకాలు ఇస్తామని మాయమాటలు చెప్పి



అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన ఆరు నెలలకే ఇచ్చిన ఆరు గ్యారెంటీలను నెరవేర్చకుండా ఆలయాపన చేస్తూ తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం. కావున తెలంగాణ ప్రజలు ఇలాంటి మాయ మాటలను విని మోసపోకుండా మళ్లీ కెసిఆర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ప్రభుత వస్తేనే రాష్ట్రం సస్యశ్యామలంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు శ్రీ పైళ్ల శేఖర్ రెడ్డి, మాజీ ప్రభుత్వ విప్పు మరియు మాజీ ఎమ్మెల్యే బొంగిలి సునీత, జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటీ సందీప్ రెడ్డి, బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యమా మల్లేశం, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చూడగానే హరిశంకర్ గౌడ్, డాక్టర్ జడల అమరేందర్ గౌడ్, కొలుపుల అమరేందర్, భువనగిరి బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఏవి.కిరణ్, భువనగిరి బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు జనగాం పాండు, ర్యాకెల శ్రీనివాస్, తుమ్మల వెంకట్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మాజీ ఏ ఎం సి.చైర్మన్లు నల్లమాస రమేష్ గౌడ్, కోన పూరి కవిత, జెడ్పిటిసి బీరు మల్లయ్య, మాజీ జడ్పిటిసి.మొగుళ్ళ శ్రీనివాస్ గౌడ్, వడ్ల రాజేందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్లు ఎనబోయిన ఆంజనేయులు, పెంట నరసింహ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్లు చింతల కిష్టయ్య, మాజీ ఎంపీపీ. కేశవపట్నం రమేష్, ఆతికం లక్ష్మీనారాయణ గౌడ్, ఎడ్ల సత్తిరెడ్డి, అబ్బగాని వెంకట్ గౌడ్, పడమటి మమతా నరేందర్ రెడ్డి, సిల్వేరు యేసు, బిఆర్ఎస్ పట్టణం మరియు మండల ప్రధాన కార్యదర్శిలు పచ్చ శ్రీనివాస్ రెడ్డి, నీలాం ప్రకాష్ గౌడ్, పుట్టబోయిన గోపాల్, గోమారి సుధాకర్ రెడ్డి, చందుపట్ల రాజేశ్వరరావు, తాడం రాజశేఖర్, తాడూరు బిక్షపతి, రఘునాథ్, సూర్పంగ సుభాష్, కౌన్సిలర్ పంగరెక్కల స్వామి, తుమ్మల పాండు, కస్తూరి పండు, ఇక్బాల్ చౌదరి, ముజీబ్, ఎండి.బబ్లు, కాజాం, ఫయాజ్, యువ నాయకులు పెంట నితీష్, నాగారం సూరజ్, పోకల శివకుమార్, పుట్ట వీరేశం, రాసాల శేఖర్, బర్రె రమేష్, నోముల మహేందర్ రెడ్డి, రాసాల మల్లేశం యాదవ్, మూలె నాగేంద్రబాబు, బాత్క అశోక్, కడమంచి ప్రభాకర్, నాగెల్లి రమేష్ గౌడ్, వినబోయిన సత్యనారాయణ, జెడ్పి శ్రీకాంత్ యాదవ్, జనగాం మహేష్, మట్ట బాలకృష్ణ, అంజద్ అలీ, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## కృష్ణయ్య కుటుంబానికి 2. లక్షల రూపాయల చెక్కునందించిన బడుగుల లింగయ్య యాదవ్.



నేరేడుచర్ల తరంగాలు :

నేరేడుచర్ల మండల పరిధిలోని పెంచికల్ దిన్నె గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త మేడిపల్లి కృష్ణయ్య రోడ్డు ప్రయాణంలో ప్రమాదవశాత్తు మరణించడం వలన , వారి కుటుంబానికి అండగా బిఆర్ఎస్ పార్టీ ఇన్స్యూరెన్స్ చెక్ 2,00,000 లక్షల రూపాయలను బిఆర్ఎస్ పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ తమ పార్టీ కార్యకర్త అయిన కృష్ణయ్య కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేరేడుచర్ల మండల పార్టీ అధ్యక్షులు అరిబండి సురేష్ బాబు, సీనియర్ నాయకులు చెన్నబోయిన సైదులు, మున్సిపల్ మాజీచైర్మన్ చంధమల్ల జయబాబు, ప్రదాన కార్యదర్శి మరియు పెంచికల్ దిన్నె ఎంపిటిసి యల్లబోయిన లింగయ్య యాదవ్, మాజీ సింగిల్ విండో ఛైర్మన్ అనంతు శ్రీనివాస్ గౌడ్ , ఉపాధ్యక్షులు వస్కుల సుదర్శన్ , ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గురవయ్య ,హరీష్,ఉపేందర్,రవీందర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## .భుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం..



తరంగాలు- నెల్లికుదురు

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభమైనయని అందులోని నాణ్యమైన విద్య అందుతుందని ఆ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ బంటు కవిరాజు అన్నారు సోమవారం వివిధ గ్రామాలలో కళాశాల అడ్మిషన్ల కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సరం అడ్మిషన్లు ప్రారంభమైన కనుక పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థిని విద్యార్థులు ఉచితంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ ఇవ్వబడుతున్నాయని దీనిని ప్రత్యేక విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కళాశాలలో ఎంపీసీ మరియు బైపీసీ ఇంగ్లీష్ మీడియం తెలుగు మీడియం సిఇసి హెచ్ఇసి తోపాటు ఒకేషనల్ డైరీ సెరికల్చర్ మరియు ఈ ఈ టి వివిధ కోర్సులలో ఈ కళాశాలలో అడ్మిషన్లు ఉన్నాయి కనుక వివిధ గ్రామాలకు చెందిన ప్రతి విద్యార్థిని ఉచితంగా అడ్మిషన్ పొందవచ్చు అని అన్నారు. ఈ కళాశాలలో ఉచితంగా ఇంటర్ విద్య చేరిన వారి కోసం అడ్మీషన్ ఫీజు లేకుండా ఉచితంగా అడ్మిషన్ ఇవ్వబడును అని అన్నారు దీంతో పాటు ఉచితంగా పాఠ్యపుస్తకాలు.అందరికి స్కాలర్ షిప్. బస్ పాస్ సౌకర్యం.

## పాశం తేజస్వి రాజ్- కిరణ్ ఆధ్వర్యంలో పండ్లు గుడ్లు అందజేత

వలిగొండ - తరంగాలు

శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ వలిగొండ హై స్కూల్ క్రీడా మైదానంలో ప్రభుత్వం చేపట్టిన వేసవి కాల శిక్షణ తరగతులకు ప్రతిరోజు లాగే ఈరోజు విద్యార్థిని విద్యార్థులకు హై స్కూల్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో సోమవారం రోజున దాత డా. పాశం తేజస్వి రాజ్. కిరణ్ దంపతులు గారు గుడ్లు %థ% అరటి పండ్లు విద్యార్థిని విద్యార్థులకు అందజేయడం జరిగింది వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఈ వేసవి కాల శిక్షణ తరగతులకు ప్రతిరోజు ఉదయం క్రీడా మైదానంలో ఆటలు నేర్పించే ఇన్చార్జులు చెప్పే విధంగా ఉండవలెను అన్నారు ఈ కార్యక్రమంలో హై స్కూల్ వాకర్స్ అసోసియేషన్స్ సభ్యులు పోలేపాక బిక్షపతి నాగేల్లివలి.మైసొల్ల శ్రీకాంత్ డాక్టర్ దయ్యాల వెంకటేష్.ఎడవెల్లి అనిల్ పల్లెర్ల నరేష్ తవుటం రమేష్ గాడి పల్లి పల్లి అశోక్



బాలగోని మధు.నోముల వెంకటేష్ దంతూరి వెంకటేష్ వేసవి కాల శిక్షణ తరగతులకు ఇన్చార్జులు ఎక్కలదేవి మల్లేశ్ స్వామి రాజ్ ఐలయ్య పోలెపాక సాయి కుమార్ వాకర్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# కల్కితో పోటీ పడేలా ఇద్రాణి

## అదే తరహాలో పాత్రలు, సన్నివేశాలు

తెలుగు ప్రజలు ఇప్పుడు ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమా ఏదైనా ఉందంటే అది ప్రభాస్ నటించిన కల్కి మాత్రమే. మరి కొద్ది రోజుల్లో ఈ సినిమా విడుదల కానున్ననేపథ్యంలో మేకర్స్ ఇప్పటికే ప్రమోషన్ కార్యక్రమాలు రెట్టింపు కూడా చేశారు. ఈక్రమంలో గ్లిమ్స్, టీజర్లు రిలీజ్ చేసి సినిమాపై అంచనాలను పెంచేశారు. తాజాగా చిత్రంలో ఓ ముఖ్య భూమి పోసిస్తున్న బుజ్జి అనే కారుకు సంబంధించి వీడియోను విడుదల చేసి ఆసక్తిని మరింత పెంచేశారు. అయితే కల్కి సినిమాకు పోటీగా అచ్చం అలాంటి కథాకథనాలతో, క్యారెక్టర్స్‌తో ఓ చిత్రం సిద్దమైంది. అది కూడా తెలుగులోనే వస్తుండడం గమనార్హం. అయితే ఇది మన దేశంలోనే ఫస్ట్ టైం సూపర్ ఉమెన్ నేపథ్యంలో రూపొందిన చిత్రం అవడం విశేషం. ఆ సినిమా పేరు 'ఇంద్రాణి . యానీయా ప్రధాన పాత్రలో నటిస్తోండగా జిల్, సుప్రీమ్ సినిమాల్లో విలన్‌గా నటించిన కభీర్ సింగ్ ఈ చిత్రంలో సూపర్ విలన్‌గా నటిస్తోన్నారు. స్టీఫెన్ పల్లం దర్శకత్వం వహించారు. తాజాగా విడుదల చేసిన ఈ చిత్రం ట్రైలర్‌ను చూస్తే కల్కి సినిమాతో చాలా సారూప్యతలు ఉన్నట్లు తెలుస్తోంది. కల్కిలో బుజ్జి అనే రోబో ఉన్నట్లే ఈ సినిమాలో చిట్టి అనే అదే టైపు, అదే తరహా రోబో కూడా ఉండడంతో పాటు 2021 ఏడీ అంటూ సినిమా జరిగే సమయాన్ని కూడా చూయించారు. ఇలా సినిమా అసాంతం చాలా దగ్గరి పోలికలు ఉన్నాయి. పైగా ఈ సినిమాను ఫ్యూచరిస్టిక్ వరల్డ్ నేపథ్యంలో ఆద్యంతం విజువల్ ఎఫెక్ట్స్‌తో తెరకెక్కించారు. ఈ సినిమా ట్రైలర్ విడుదల సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ భవిష్యత్‌లో భారతదేశం టెక్నాలజీ ఏ విధంగా ఉండబోతుందో ఈ సినిమాలో చూపించబోతున్నామని, ఓ రోబో కూడా ఉంటుందని, వీఎఫ్ఎక్స్ వర్క్ మంచిగా వచ్చిందని అందరినీ అకట్టుకుంటుందన్నారు. ఇదిలాఉండగా ఈ సినిమాను కల్కి సినిమాకు రెండు వారాలు ముందుగానే ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తున్నారు.

# ప్రేమలు హీరోయిన్ కు చుక్కలు చూపించిన ఫ్యాన్స్.. ఎందుకంటే



ఫ్యాన్స్ చేసిన పనికి తలపట్టుకున్న హీరోయిన్.. ఇటీవల మలయాళంలో బ్లాక్ బస్టర్ హిట్ అయిన సినిమాల్లో ప్రేమలు ఒకటి. డైరెక్టర్ గిరీష్ ఏడీ దర్శకత్వం వహించిన ఈ సినిమా భారీ విజయాన్ని అందుకుంది. కేరళతోపాటు తమిళనాడులోనూ మంచి రెస్పాన్స్ అందుకుంది. దీంతో ఈ చిత్రాన్ని తెలుగులోనూ రిలీజ్ చేసింది చిత్రయూనిట్. ఇక టాలీవుడ్ ఇండస్ట్రీలో ప్రేమలు సినిమా ఊహించని స్థాయిలో వసూల్లు రాబట్టింది. ఇక ఈ సినిమాలో నటించిన హీరోయిన్ మమిత బైజుకు ఒక్కసారిగా ఫాలోయింగ్ పెరిగిపోయింది. ఒక్క సినిమాతో సౌత్ కుర్రవాళ్ల క్రష్ గా మారిపోయింది. ఎక్కడ చూసిన మమిత ఫోటోస్, వీడియోస్ నెట్టింట వైరలయ్యాయి. ఇక మమితాకు సంబంధించిన త్రోబ్యాక్ పిక్స్, వీడియోస్, డాన్స్ వీడియోస్ నెట్టింట తెగ ట్రెండ్ అయ్యాయి. ఈ సినిమాతో తెలుగు రాష్ట్రాల్లో మమితా పేరు మారుమోగిం దీంతో తెలుగులో మమితకు వరుస ఆఫర్స్ రావడం ఖాయమనుకున్నారు అంతా. కానీ ఇప్పటివరకు ఈ బ్యూటీ ఒక్క సినిమా అనౌన్స్ చేయలేదు. కానీ రౌడీ హీరో విజయ్ దేవరకొండ కొత్త ప్రాజెక్టులో ఈ బ్యూటీ ఛాన్స్ కొట్టేసిందని టాక్ నడిచింది. అయితే సినిమా ఆఫర్స్ అప్డేట్స్ అంతగా వినిపించకపోయినా.. మమితాకు సోషల్ మీడియాలో మాత్రం క్రేజ్ రోజు రోజుకి పెరుగుతుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మకు షాకిచ్చారు ఫ్యాన్స్. ఇటీవల చెన్నైలోని షాపింగ్ మాల్ ఓపెనింగ్ కోసం వెళ్లింది మమితా. అక్కడ తమ అభిమాన హీరోయిన్ ను చూసేందుకు ఫ్యాన్స్ భారీగా ఎగబడ్డారు. మమితాను చుట్టుముట్టి ఊపిరి ఆడనివ్వకుండా చేశారు. బాడీగార్డ్స్ సాయంతో ఫ్యాన్స్ గుంపు నుంచి బయటపడింది మమిత. ఇందుకు సంబంధించిన వీడియోస్ వైరలవుతుండగా.. ఇది మమితా ఎరా.. మమితా క్రేజ్ అంటే ఇది అంటూ కామెంట్స్ చేస్తున్నారు.

# ప్రభాస్ ఇంటి నుంచి ఫుడ్ పంపిస్తే

## ఆ పని చేస్తా శ్రద్ధ కపూర్



బాలీవుడ్ ఇండస్ట్రీలో టాప్ హీరోయిన్లలో శ్రద్ధా కపూర్. ఆషికీ 2 వంటి బ్లాక్ బస్టర్ హిట్ మూవీతో ఈ బ్యూటీకి మరింత క్రేజ్ వచ్చింది. ఆ తర్వాత హిందీలో వరుస ఆఫర్స్ అందుకుంటూ ఫాలోయింగ్ మరింత పెంచుకుంది. నార్త్ లోనే కాకుండా సౌత్ లోనూ ఈ హీరోయిన్ ?కు సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉందన్న సంగతి తెలిసిందే. యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ నటించిన సాహో సినిమాతో సౌత్ అడియన్స్ ముందుకు వచ్చింది శ్రద్ధా. డైరెక్టర్ సుజిత్ తెరకెక్కించిన ఈ మూవీ భారీ ఎత్తున విడుదలైంది. కానీ ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను మెప్పించలేకపోయింది. ఈ సినిమాతో దక్షిణాదిలోకి అడుగుపెట్టిన శ్రద్ధ నటనకు తెలుగు అడియన్స్ ఫిదా అయ్యారు. ఈ మూవీతో బాలీవుడ్ బ్యూటీకి మంచి మార్కులు పడ్డాయి. సాహో సినిమాలో ప్రభాస్, శ్రద్దా జోడి ఆకట్టుకుంది. సాహో తర్వాత తెలుగులో మరిన్ని సినిమాలు చేస్తుందని అంతా అనుకున్నారు. కానీ శ్రద్ధా మాత్రం ఇటు తెలుగు, అటు హిందీలో సైలెంట్ అయ్యింది కొన్నాళ్లుగా శ్రద్ధా అటు హిందీ సినీ పరిశ్రమలోనూ అంతగా యాక్టివ్ గా కనిపించడం లేదు. కానీ సోషల్ మీడియాలో మాత్రం ఫుల్ యాక్టివ్ గా ఉంటుంది. తాజాగా తన ఇన్ స్టాలో ఓ నెటిజన్ అడిగిన ప్రశ్నకు ఆసక్తికర సమాధానం ఇచ్చింది. ప్రభాస్ తో మళ్లీ సినిమా ఎప్పుడు చేస్తారు.. ? మీ ఇద్దరూ కలిసి ఎప్పుడు నటిస్తారు..? అని అడిగాడు ఓ నెటిజన్. ఇందుకు శ్రద్ధా స్పందిస్తూ.. ప్రభాస్ మళ్లీ తన ఇంటి నుంచి ఎప్పుడు భోజనం పంపిస్తే అప్పుడే నటిస్తాను అంటూ ఫన్నీగా రిప్లై ఇచ్చింది. ప్రస్తుతం శ్రద్ధ చేసిన కామెంట్ చూసి ఫ్యాన్స్ ఆశ్చర్యపోతున్నారు. ప్రభాస్ పంపించిన ఫుడ్ శ్రద్దాకు తెగ నచ్చినట్లుంది.. మరీ ఇంత ఫుడీలా ఉందే అంటూ కామెంట్స్ చేస్తున్నారు సాధారణంగా తనతోపాటు కలిసి నటించే నటీనటులకు ప్రభాస్ ఇంటి నుంచి భోజనం పంపిస్తాడని తెలిసిందే. సినిమా షూటింగ్ సెట్ లో ఉన్న ప్రతి ఒక్కరికి హోమ్ ఫుడ్ పెట్టిస్తాడని.. అందరికీ ప్రేమగా వడ్డిస్తారన్న సంగతి తెలిసిందే. ఈ విషయాన్ని ఇదివరకు చాలా మంది హీరోయిన్స్, క్యారెక్టర్స్ ఆర్టిస్టులు తెలిపిన సంగతి తెలిసిందే. ఇక ఇప్పుడు మరోసారి శ్రద్ధా ప్రభాస్ హోమ్ ఫుడ్ గురించి కామెంట్ చేయడంతో డార్లింగ్ తన తోటి నటీనటులను ఎలా గౌరవిస్తాడో అర్థమవుతుంది.


# అంతబాధలోనూ కామెడీ చేసేదాన్ని -: శ్రుతీహాసన్



'స్త్రీగా పుట్టడం గర్వపడాల్సిన విషయం. భావి తరాలను తయారు చేసే శక్తి భగవంతుడు స్త్రీకి మాత్రమే ఇచ్చాడు. అలాగే స్త్రీకి మాత్రమే కొన్ని శారీరక సమస్యలు కూడా ఇచ్చాడు. దానిపై నిరంతరం స్త్రీలు పోరాటం చేస్తూనే ఉన్నారు. దీన్ని బాధ్యతగా తీసుకోవాలి' అంటూ తన ఇన్‌స్టాలో పేర్కొన్నది శ్రుతీహాసన్. ఇటీవల స్త్రీల సమస్యలపై ఆమె బోల్డ్‌గా మాట్లాడారు. 'అధిక రక్తస్రావ సమస్యపై నేను చాలా రోజులుగా బాధపడుతున్నాను కానీ అలాగే షూటింగ్‌ల్లో పాల్గొనేదాన్ని. నా సమస్యను ఎవరికీ తెలియనిచ్చేదాన్ని కాదు. అంతబాధలోనూ కామెడీ సీన్స్‌లో నటించేదాన్ని. లొకేషన్లోనే కళ్లు తిరగడం, కడుపు ఉబ్బరం ఇలా పలు సమస్యలు తలెత్తేవి. ఒక్కోసారి ఆడదానిగా ఎందుకు పుట్టానా? అని బాధ కలిగేది. అయితే.. ఆడపిల్లగా పుట్టేటప్పుడే ఊపిరితోపాటు ఓర్పు, సహనాలను కూడా తోడుగా ఇస్తాడు దేవుడు. ఇంత బాధల్ని భరిస్తాం కనుకే.. ఒక ప్రాణికి జన్మనివ్వగలుగుతున్నాం. ఇది ప్రతి స్త్రీ గర్వపడాల్సిన విషయం.' అంటూ భావోద్వేగానికి గురయ్యింది శ్రుతీహాసన్.

# అఖండ-2 విలన్‌గా సంజయ్‌దత్ ?

'అఖండ 2' స్క్రిప్ట్ పనుల్లో బోయపాటి బిజీబిజీగా ఉన్నారు. ఈ సినిమా కథ పూర్తి శైవత్వం నేపథ్యంలో సాగుతుందని విశ్వసనీయ వర్గాల భోగట్ట. ఇందులో విలన్ పాత్ర అత్యంత శక్తిమంతంగా రాసుకున్నారట బోయపాటి. ఆ పాత్రకోసం బాబీడియోల్, సంజయ్‌దత్‌లను కూడా కలిశారట. అయితే.. సంజయ్‌దత్ దాదాపు ఖరారైనట్టు సమాచారం. దక్షిణభారత దేశంలో శైవం ఎంత బలీయంగా ఉంటుందో, ఇక్కడి ఆలయాల ప్రాచుర్యం, వాటి ప్రభావం ఏ స్థాయిలో ఉంటుందో ఈ కథలో వివరించనున్నారట బోయపాటి. బాలయ్య, సంజయ్‌దత్‌ల పాత్రల్ని నువ్వానేనా అనేలా డిజైన్ చేస్తున్నారట. ప్రస్తుతం కె.ఎస్.రవీంద్ర దర్శకత్వంలో బాలయ్య నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా అయ్యాక. బోయపాటి సినిమా ఉంటుందని తెలుస్తున్నది.




Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com